## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 14 గురువారం, ఏప్రిల్ 18, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8


## సర్వేలు అదే చెబుతున్నాయి: ఎంపీ లక్ష్మణ్



హైదరాబాద్: దేశవ్యాప్తంగా మోదీ గాలి వీస్తోందని బీజేపీ ఎంపీ కె.లక్ష్మణ్ అన్నారు. బుధవారం ఆయన బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, 12 రాష్ట్రాల్లో ఒక్క సీటు కూడా కాంగ్రెస్ పార్టీ గెలవలేదన్నారు. సర్వేలు సైతం బీజేపీ గెలుపును ధృవీకరిస్తున్నాయని చెప్పారు. 247 స్థానాల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ 235 స్థానాల్లో ఓడిపోబోతుందంటూ జోస్యం చెప్పారు. "కాంగ్రెస్ పార్టీ నేలా విడిచి సాము చేస్తోంది. రాహుల్ గాంధీ ప్రధాని అయినట్లు కాంగ్రెస్ నేతలు పగటి కలలు కంటున్నారు. రెండు అంకెల సీట్లు బీజేపీకి రావడం ఖాయం. కాంగ్రెస్, బీఆర్ఎస్ దూప్ ఫైట్ చేస్తున్నారు. రేవంత్ రెడ్డి పస లేని విమర్శలు చేస్తున్నారు. అభద్రతా భావంతో కాంగ్రెస్ నేతలు ఉన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ గత చరిత్రగానే మారిపోతోంది. ఆడలేక మద్దెల చెరువు అన్నట్లుగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఒకటే అసెంబ్లీ సీటు బీజేపీ సాధించగా... 2019 పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో 4 ఎంపీ స్థానాలు గెలిచింది. తెలంగాణలో నాలుగు సీట్లు గెలవడంతోనే బీజేపీ సీట్ల సంఖ్య 300 మార్క్ దాటింది" అని లక్ష్మణ్ తెలిపారు. "కాంగ్రెస్ పార్టీ నేలా విడిచి సాము చేస్తోంది. రాహుల్ గాంధీ ప్రధాని అయినట్లు కాంగ్రెస్ నేతలు పగటి కలలు కంటున్నారు. రెండు అంకెల సీట్లు బీజేపీకి రావడం ఖాయం. కాంగ్రెస్, బీఆర్ఎస్ దూప్ ఫైట్ చేస్తున్నారు. రేవంత్ రెడ్డి పస లేని విమర్శలు చేస్తున్నారు. అభద్రతా భావంతో కాంగ్రెస్ నేతలు ఉన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ గత చరిత్రగానే మారిపోతోంది. ఆడలేక మద్దెల చెరువు అన్నట్లుగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఒకటే అసెంబ్లీ సీటు బీజేపీ సాధించగా... 2019 పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో 4 ఎంపీ స్థానాలు గెలిచింది. తెలంగాణలో నాలుగు సీట్లు గెలవడంతోనే బీజేపీ సీట్ల సంఖ్య 300 మార్క్ దాటింది" అని లక్ష్మణ్ తెలిపారు.

## మాజీ సీఎం కేసీఆర్‌కు ఈసీ నోటీసులు



హైదరాబాద్: దేశంలో ప్రస్తుతం ఎన్నికల సందడి నడుస్తోంది. ఈ నేపథ్యంలో నేతల మాటలు, విమర్శలపై ఎన్నికల సంఘం ఫోకస్ చేసింది. ఎన్నికల కోడ్ అతిక్రమించి ఎవరైనా మాట్లాడితే వారికి నోటీసులు ఇస్తోంది. కొందరిపై ప్రచారంలో పాల్గొనకుండా చర్యలు తీసుకుంటోంది. తాజాగా తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌కు ఈసీ నోటీసులు ఇచ్చింది. వివరాల ప్రకారం.. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు ఎన్నికల కమిషన్ నుంచి నోటీసులు అందాయి. నిన్న(మంగళవారం) ఈసీ నోటీసులు పంపించింది. కాగా, ఈనెల ఐదో తేదీన సిరిసిల్లలో జరిగిన బీఆర్ఎస్ సభలో కాంగ్రెస్‌పై కేసీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేతల ఫిర్యాదు మేరకు ఈసీ.. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చింది. ఈ క్రమంలో కాంగ్రెస్‌పై వ్యాఖ్యలకు రేపు ఉదయం 11 గంటల వరకు వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది. మరోవైపు.. బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ నేతలపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఎన్నికల సందర్భంగా కేసీఆర్, కేటీఆర్‌లపై నిరాధారమైన అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలోనూ అసత్య ప్రచారం చేస్తున్నారంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు.



## ప్రజాభవన్‌లో ప్రత్యేక వ్యవస్థ..

# టోల్ ఫ్రీ నంబర్

**ఏజెంట్లకు చట్టబద్ధత ఉండేలా చర్యలు తీసుకుంటామని సీఎం హామీ**

**కొన్నిసార్లు ఓటమి కూడా మంచి భవిష్యత్తుకు దోహదపడుతుందని వ్యాఖ్య**

**జీవన్‌రెడ్డి కేంద్ర మంత్రి అవుతారని భావిస్తున్నట్లు వెల్లడి**

హైదరాబాద్: రైతుల తరహాలోనే గల్ఫ్ కార్మికులకు కూడా జీవిత బీమా సౌకర్యం కల్పిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భరోసా ఇచ్చారు. తెలంగాణకు చెందిన 15 లక్షల కుటుంబాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా గల్ఫ్ దేశాల్లో ఉపాధి పొందుతున్నాయని.. వీరి సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. గల్ఫ్‌తో పాటు ఇతర దేశాల్లో ఉండే తెలంగాణ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడం కోసం సీనియర్ ఐఏఎస్ అధికారి నేతృత్వంలో 24 గంటలూ అందుబాటులో ఉండేలా ప్రజాభవన్‌లో కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇందుకోసం ప్రత్యేకంగా టోల్‌ఫ్రీ నంబర్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 17లోపు ఈ వ్యవస్థను పకడ్బందీగా ఏర్పాటు చేసే బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు. గల్ఫ్ దేశాల ప్రతినిధులు మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయ పార్టీలు గల్ఫ్ కార్మికుల సమస్యలను పట్టించుకుంటాయన్న అభిప్రాయం ఉందని, కానీ తాను సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత సీనియర్ ఐఏఎస్ అధికారి శేషాద్రి నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేసి, తెలంగాణ గల్ఫ్ అండ్ అదర్ ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా గల్ఫ్‌తో పాటు ఇతర దేశాల్లో ఉన్న తెలంగాణ వారి హక్కులకు రక్షణ కల్పించాలని నిర్ణయించామని రేవంత్ చెప్పారు. చనిపోయిన కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థికసాయం అందజేయాలని కూడా నిర్ణయించినట్లు తెలిపారు. పలు రాష్ట్రాల గల్ఫ్ విధానాలు అధ్యయనం చేసి రూపొందించిన డాక్యుమెంట్‌లో సవరణలు, సూచనల కోసం లోక్‌సభ ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రజాభవన్‌లో సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ భేటీకి గల్ఫ్ కార్మికుల ప్రతినిధులను ఆహ్వానించి చర్చలు జరుపుతామని హామీ ఇచ్చారు. ఏజెంట్లకు చట్ట బద్ధత ఉండేలా..రాష్ట్ర ప్రభుత్వం దగ్గర నమోదు కాకుండా ఏ కార్మికుడినీ ఏజెంట్లు దేశం దాటించే పరిస్థితి లేకుండా పటిష్ట వ్యవస్థను ఏర్పాటు చేస్తామని చెప్పారు. 'కొన్నిసార్లు ఓటమి కూడా మంచి భవిష్యత్తుకు ఉపయోగపడుతుంది. అందుకు నేనే ఉదాహరణ. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో నేను ఓడిపోయా. అప్పుడు నా మిత్రులు బాధపడితే శత్రువులు మాత్రం నా పని అయిపోయిందని సంతోషించారు. కానీ మూడు నెలలు తిరిగేసరికి ఎన్నికలొచ్చి ఎంపీనయ్యా. ఆ తర్వాత పీసీసీ అధ్యక్షుడిని అయ్యా. ఆ తర్వాత ముఖ్యమంత్రిని అయ్యా. జీవన్‌రెడ్డి కూడా అదృష్టం వరించి కేంద్రంలో మంత్రి అవుతారని భావిస్తున్నా. కేంద్రంలో తెలంగాణ గల్ఫ్ కార్మికుల పక్షాన మాట్లాడేందుకు, విదేశాంగ మంత్రితో సంప్రదింపులు జరిపేందుకు నిజామాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థి టి.జీవన్‌రెడ్డిని గెలిపించాలి..'అని ముఖ్యమంత్రి కోరారు.

## ఆ 11 సర్వేలు కూటమిదే గెలుపు అని చెబుతున్నాయి: చంద్రబాబు



టీడీపీ అధినేత చంద్రబాబు కృష్ణా జిల్లా పెడనలో నిర్వహించిన ప్రజాగళం సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన జనసేనాని పవన్ కల్యాణ్ ను రియల్ హీరో అని అభివర్ణించారు. టీడీపీ సీనియర్ నేత కొనకళ్ల నారా యణను కూడా అభినందించారు. పొత్తులో భాగంగా బందరు ఎంపీ టికెట్ ను జనసేన తరపున సిట్టింగ్ ఎంపీ బాలశౌరికి ఇవ్వాలని నిర్ణయించామని, ఒక్క మాట కూడా ఎదురు చెప్పకుండా ఆ నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా స్వాగతించిన వ్యక్తి కొనకళ్ల నారాయణ అని చంద్రబాబు కొనియాడారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన బూరగడ్డ వేదవ్యాస్ కు సైతం ఈసారి పొత్తు కారణంగా టికెట్ ఇవ్వలేకపోయామని విచారం వ్యక్తం చేశారు. కానీ వేదవ్యాస్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, రాష్ట్రం బాగు కోసం నేను త్యాగం చేస్తానని చెప్పారని చంద్రబాబు వెల్లడించారు. టీడీపీ, జనసేన కార్యకర్తలు ఇదే స్ఫూర్తితో ముందుకెళ్లాలని, వైసీపీ నేతలు దొంగ ఓట్లు వేసుకునేందుకు వస్తే వారిని అనుమతిస్తారా? అని ప్రశ్నించారు. "ఇవాళ శుభదినం... శ్రీరామ నవమి. పండుగ పూట కూడా ఇలా తరలివచ్చిన జనాలను చూస్తే మన విజయాన్ని ఎవరూ ఆపలేరన్న విషయం అర్థమవుతోంది. తప్పకుండా మన రాష్ట్రంలో రామరాజ్య స్థాపన చేస్తాం. ఇది జరగాలంటే మీరేం చేయాలి? నాడు రాముడు రావణాసురుడ్ని చంపాడు. జగనాసురుడ్ని మీరేం చేయాలి? వధ జరగాలా, వద్దా? ఆ వర్గం, ఈ వర్గం అని తేడా లేకుండా అందరినీ నట్టేట ముంచిన వ్యక్తి సైకో జగన్. నేను జగన్ మోహన్ రెడ్డి అనడంలేదు... పేరు మార్చా... జేగన్ రెడ్డి సైకో! నిన్న చాలా సర్వేలు వచ్చాయి. మళ్లీ పోలింగ్ తర్వాతే సర్వేలు వస్తాయి. చివరిగా 11 సర్వేలు వస్తే... ఆ 11 సర్వేల్లో 17 నుంచి 23 ఎంపీ స్థానాలు మనమే గెలుస్తున్నాం. కానీ ఒక దుర్మార్గుడు ఉన్నాడు... ఎప్పుడైనా ఇంట్లోంచి బయటికి వచ్చాడా? పరదాలు కట్టుకుని తిరిగాడా లేదా? గత ఎన్నికల సమయంలో ఊరూరా తిరిగాడు. నేను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అడ్డుకుని ఉంటే అతడు తిరగ్గలిగేవాడా? కానీ మేం ప్రజాస్వామ్యయుతంగా ముందుకు వెళ్లాం. ఊరూరా తిరిగి ఒక్క చాన్స్ అన్నాడు, మోసం చేశాడు. నెత్తి మీద చెయ్యి పెట్టాడు, బుగ్గలు నిమిరాడు, ముద్దులు పెట్టాడు... మీరు ఐసు మాదిరిగా కరిగిపోయారు. ఐదేళ్లు గడిచిపోయాయి... ఏమైంది? గుద్దుడే గుద్దుడు... బాదుడే బాదుడు... మీరంతా ఆ దెబ్బలు తిని అలసిపోయాడు. మళ్లీ నిన్న బయల్దేరాడు కొత్త బిచ్చగాడు. గతంలో బాబాయ్ ని గొడ్డలిపోటుతో లేపేసి డ్రామా ఆడాడు. ఆ నేరం మాపై మోపాడు. నిన్ననే గులకరాయి డ్రామాకు తెరలేపాడు. ఆయన వచ్చాడంట... కరెంటు పోయిందంట... పవన్ కల్యాణ్ అక్కడికి వెళ్లి ఒక గులకరాయి వేశాడంట... లేకపోతే చంద్రబాబు అక్కడికి వెళ్లి హత్యాయత్నం చేశాడంట! కానీ, క్వార్టర్ బాటిల్, బిర్యానీ, రూ.500 డబ్బులు ఇస్తానని చెప్పావు... డబ్బులు ఇవ్వకపోతే కోపం వచ్చి రాయి వేశానని ఆ దొరికిన వ్యక్తే చెబుతున్నాడు! జగన్ పై రాయి దాడి జరిగితే నేను, పవన్ కల్యాణ్, ప్రధాని మోదీ అందరం ఖండించాం. కానీ, నాపై, పవన్ పై దాడి జరిగితే అతడు ఖండించలేదు. మా మీద వేసిన రాళ్లు దొరికాయి... ఈ డ్రామా రాయుడిపై వేసిన రాయి దొరకలేదు. ఎవరికైనా ఆ గులకరాయి కనిపించిందా? ఏమిటా రహస్యం?

## మోదీ ప్రభుత్వం ఏకైక గ్యారెంటీ అల్లర్లు: మమతా బెనర్జీ విమర్శలు



ప్రధాని నరేంద్ర మోదీపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర విమర్శలు చేశారు. మోదీ గ్యారెంటీ అంటూ బీజేపీ ప్రచారం చేసుకోవడంపై ఆమె సెటైర్లు వేశారు. అల్లర్లు మాత్రమే వారి ఏకైక హామీ అంటూ విమర్శలు గుప్పించారు. అసోంలోని సిల్చార్‌లో జరిగిన బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ... మోదీ ఎవరి కోసమో ఏమో చేస్తారనే నమ్మకం తనకు లేదన్నారు. కానీ తాము గెలిస్తే మాత్రం రాష్ట్రంలో ఎన్నార్సీ, సీఏఏ అమలు చేయబోమని స్పష్టం చేశారు. ఈ ఎన్నికలు చాలా భయంకరంగా ఉంటాయని హెచ్చరించారు. ఇంతటి అవినీతి ఎన్నికలను మనం ఇంతకుముందు ఎన్నడూ చూడలేదన్నారు. తాను ఎలాంటి బెదిరింపులకు భయపడేది లేదన్నారు.

## బీజేపీ 150 సీట్లకే పరిమితం: రాహుల్ గాంధీ

లక్నో: లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ కేవలం 150 సీట్లు మాత్రమే గెలుస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఆయన బుధవారం ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో కాంగ్రెస్, ఎస్పీ సంయుక్తంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. 'ఎన్ని గెలుస్తామో ముందే జోష్యం చెప్పలేను. 15-20 రోజుల క్రితం బీజేపీ లోక్‌సభ ఎన్నికల్లో 180 సీట్లు గెలుస్తుందని అనుకున్నా. కానీ, బీజేపీ గ్రాఫ్ రోజురోజుకి పడిపోతుంది. బీజేపీ కేవలం 150 సీట్లలో మాత్రమే గెలుస్తుంది. మాకు అన్ని రాష్ట్రాల నుంచి రిపోర్టులు అందాయి. కాంగ్రెస్ గ్రాఫ్ పెరుగుతోంది. మాది ఉత్తరప్రదేశ్‌లో చాలా బలమైన కూటమి. మాకు మంచి ఫలితాలు వస్తాయి. గత పదేళ్లలో ప్రధాని మోదీ నోట్లరద్దు చేశారు. బడా వ్యాపారవేత్తల కోసం తప్పుడు జీఎస్టీ అమలు చేసి ఉపాధి తగ్గించారు. యువతకు ఉపాధి కోసం మేము 23 విప్లవాత్మకమైన ఆలోచనలు చేశాం. ఉత్తరప్రదేశ్‌లోని గ్రాడ్యుయేట్లు, డిప్లొమా చేసినవారికి అప్రెంటిస్‌షిప్ హక్కును కల్పిస్తాం. యువత బ్యాంకు ఖాతాలో ఏడాదికి లక్ష రూపాయలు జమ చేస్తాం. కోట్లాది మంది యువతకు ఈ హక్కులు కల్పిస్తాం. పేపర్ లీకులు జరగకుండా చట్టం చేస్తాం' అని రాహుల్ గాంధీ తెలిపారు.





## మంత్రి పొన్నం ప్రభాకర్ కు గజ మాలతో సత్కారం

జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ ఏప్రిల్ 17:రిపోర్టర్ పల్లె సతీష్ రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రి అయిన తర్వాత మొదటి సారి జమ్మికుంట కు వచ్చిన సందర్భంగా ఆయనతో పాటు వచ్చిన హుజురాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ లను కొత్తపల్లిలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న-కోటి గజ మాలతో ఘనంగా సత్కరించారు. మంత్రి ఇచ్చిన పిలుపు మేరకు కాటన్ శాలువా తో సన్మానించారు. తన సూచన మేరకు కాటన్ శాలువా తో సన్మానించడం పట్ల మంత్రి ఆయనను అభినందించారు.కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కమనీయంగా సాగిన సీతారాముల కళ్యాణం

**- కందుకూరు మండలంలో పలు గ్రామాల్లో రాములోని కళ్యాణ వేడుకలు**

**- తిమ్మాపూర్ లో సీతారాముల కల్యాణ వేడుకల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి**

జనసముద్రంన్యూస్,మహేశ్వరం,ఏప్రిల్ 17 : శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలు కందుకూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో ఘనంగా జరిగాయి.మండల పరిధిలోని కందుకూరు, కొత్తగూడ, కొత్తూరు, రాచులూరు, మీరా?న్పేట, నేదునూరు,సాయిరెడ్డిగూడ,ముచ్చర్ల తదితర గ్రామాల్లో అంగరంగ వైభవంగా,కమనీయంగా వేడుకలను నిర్వహించారు.తిమ్మాపూర్ లో కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి సీతా రాముల కల్యాణంను జరిపించి తిలకించారు.ఈ సందర్భంగా ప్రజలందరు సుఖశాంతులతో ఉండాలని డెవామూర్థులను వేడుకున్నట్టు తెలిపారు.కళ్యాణ మహొూత్సవాలను ఆయా గ్రామాలలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శ్రీ సీతారాముల పెళ్లి వేడుకలను కన్నులపండుగగా నిర్వహించారు.ఆయా గ్రామాలలో కొనసాగిన సీతారాముల కల్యాణానికి భక్తులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని రాములోని కళ్యాణాన్ని తిలకించి పునీతులయ్యారు.శ్రీ సీతారాముల కల్యాణ కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు,ఎంపిటిసి సభ్యులు,పలు పార్టీల నాయకులు పాల్గొని సీతారాముల దీవెనలు తీసుకున్నారు.



## వేం నరేందర్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్!! భూక్యా మురళి నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 17 శ్రీ సీత రాముల కళ్యాణ మహొూత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారుడు గా ఎన్నికైన మానుకోట ముద్దుబిడ్డ వేం నరేందర్ రెడ్డి మొట్టమొదటిసారిగా మహబూబాబాద్ జిల్లాకు వచ్చేసిన సందర్భంగా శానిగపురం క్రాస్ రోడ్ వద్ద పూలమాలతో శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ ,డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి మహబూబాబాద్ జిల్లా యూత్ అధ్యక్షులు కంకర అయ్యప్ప రెడ్డి ఈ శ్రీ సీతరాముల కళ్యాణ మహొూత్సవ కార్యక్రమం అంతరం ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన ప్రత్యేక విందులో వేమ్ నరేందర్ రెడ్డి పాల్గొన్నారుఈ కార్యక్రమంలో ఐదు మండలాల అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు యూత్ అధ్యక్షులు కౌన్సిలర్లు అనుబంధ సంఘ పార్టీ నాయకులు ఎస్సీ సెల్ ,ఎస్టీ సెల్, బిసి సెల్, మైనార్టీ సెల్, నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు



## శ్రీ సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న బీబీనగర్ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.17,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణంలో శ్రీరామనవమి సందర్భంగా పంచముఖి ఆంజనేయస్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీ సీతారామ కళ్యాణంలో పాల్గొన్న బీబీనగర్ జెడ్పిటిసి సభ్యులు గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు.కళ్యాణం అనంతరం భక్తులకు వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంచముఖి ఆంజనేయస్వామి ఆలయ కమిటీ సభ్యులు,బీబీనగర్ పట్టణ ప్రముఖులు,భక్తులు పాల్గొన్నారు.

## భేషరతుగా మాదిగ జాతికి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి మాదిగ జాతి అస్తిత్వం ఆత్మగౌరవం దెబ్బతీస్తే సహించేది లేదు జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్ మాదిగ

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర ఏప్రిల్ 17, కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా బొంద పెడతాము ఖమ్మం జిల్లా కాంగ్రెస్ లో మాదిగలకు ప్రాతినిధ్యం లేదు కుటుంబ సభ్యుల రాజకీయ పదవుల కోసం ఉన్న ఆరాటం నమ్మి వెంట ఉన్న మాదిగల పైన లేదు 80 శాతం ఉన్న మాదిగలకు రాష్ట్రంలో రాజకీయ ప్రాతినిధ్యం లేదు ఖమ్మం లో అత్యధిక జనాభా ఉన్న మాదిగలకు రాజకీయ ప్రాతినిధ్యం శూన్యం మధిర కేంద్రంగా జరిగిన పత్రికా విలేకరుల సమావేశం మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కోట హనుమంతరావు మాది అధ్యక్షుడు మాదిగ అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు యం ఆర్ పీ యస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ..మాన్యశ్రీ మందా కృష్ణ మాది గారిపై అనుచిత వ్యాఖ్యలు అబద్ధపు మాటలు పలికిన రేవంత్ రెడ్డి మాదిగ జాతికి బే షరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు రాజకీయంగా మాదిగల యొక్క అస్తిత్వం లేకుండా చేయాలని కుట్రపూరికంగానే మాదిగలకు రాజకీయ ప్రాతినిధ్యం ఇవ్వటం లేదని మాదిగల అండదండలతోనే నేను ఈ స్థాయికి వచ్చారని నేను పుట్టిన రెడ్డి కులం నాకు సపోర్ట్ చేయలేదని మాదిగల వల్లే నాకు ఈ స్థాయి వచ్చిందని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎందుకు మాదిగలపై ఈ విధమైన కక్ష సాధించి చేస్తున్నాడు సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు కచ్చితంగా భవిష్యత్తులో మాదిగలకు సముచిత స్థానం ఉందని రేవంత్ రెడ్డి చెప్పటం హాస్యపదంగా ఉందని. భవిష్యత్తులో న్యాయం అంటే ప్రస్తుతం న్యాయం జరగలేదు అనేది ఆయన మాటల్లోనే స్పష్టంగా అర్థం అవుతుంది.అంతేకాక మాదిగలకు చిన్నాచితక నామినేటెడ్ పదవులలో అవకాశం ఇచ్చి అవే పెద్ద పదవులు అని మాదిగలను మరొకసారి కించపరిచే విధంగా మాట్లాడిన తీరును మేము వ్యతిరేకిస్తున్నాము ప్రస్తుతం కేంద్ర పార్లమెంట్ స్థానాల్లో చేసిన తప్పును సరిదిద్దుకోవటం లో భాగంగా అబద్ధపు మాటలు మాట్లాడుతూ వ్యవహరిచ్చిన




రేవంత్ రెడ్డి తీరు చాలా దారుణమని కచ్చితంగా కాంగ్రెస్ పార్టీకి రాజకీయ గోరీ కడతామని కాంగ్రెస్ పార్టీకి రాజకీయ పతనం తప్పదని అది మాదిగలకు సాధ్యమని మాట్లాడారు .ఖమ్మం జిల్లాలో కుటుంబ సభ్యుల పదవుల కోసం ఉన్న ఆరాటం ,పార్టీని మరియు వ్యక్తులను నమ్ముకుని నడుస్తున్న మాదిగ నాయకులు పట్ల లేదని ఖమ్మం జిల్లాలో మాదిగల కు రాజకీయ ప్రాతినిధ్యం శూన్యమని మాట్లాడారు. కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ ఓటమి ప్రధానంగా ముందుకెళ్తామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో...ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక నాగరాజు మాదిగ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఊటుకూరి రత్నాకర్ మాదిగ సీనియర్ నాయకులు కనకపుడి శీను మాదిగ రాయబారపు దాసు మాదిగ రాజారత్నం మాదిగ పార్శపు ఏనోక మాదిగ ఆశీర్వాదం మాదిగ తదితరులు పాల్గొన్నారు



## ఎస్టి గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి సలహాదారును కోరిన గుగులోతు రాజేష్ నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 17 మహబూబాబాద్ జిల్లా కేంద్రంగా ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి కి అందిస్తున్న లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా అధ్యక్షుడు రమేష్ నాయక్ ట్రైబల్ అడ్వైజరీ కమిటీ తీర్మానం చేసి 100% రిజర్వేషన్ కల్పించాలినూతనంగా ఏర్పాటు చేసిన తండాలు గూడాలు గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామపంచాయతీలుగా గుర్తించి తండాల అభివృద్ధికై డెవలప్మెంట్ బోర్డులను ఏర్పాటు చేయాలిఎస్టి లకు ఉండబడిన 10% రిజర్వేషన్లను కేంద్రంలో 9వ షెడ్యూల్లో చేర్చే విధంగా కృషి చేయాలిఎస్టి లంబాడీల సామాజిక వర్గానికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలి పై సమస్యలను ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి ని కోరగా వారు సానుకూలంగా స్పందించి మీ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి అతి త్వరలో మీ సమస్యలను పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య బాలాజీ నాయక్, పదో వార్డ్ కౌన్సిలర్ భూక్య శ్రీను నాయక్ టౌన్ ప్రధాన కార్యదర్శి భూక్య సంతోష్ నాయక్ జిల్లా నాయకులు రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



## శ్రీరాముని కళ్యాణం మహొూత్సవంలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అనంతరాజు గౌడ్

జన సముద్రం మర్రిగూడ మర్రిగూడ మండల కేంద్రంలోని స్థానిక శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీరామ నవమి శుభ సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీరాముని కళ్యాణ మహొూత్సవంలో మర్రిగూడ మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అనంతరాజు గౌడ్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని దేవాలయ పూజారి ఎల్.వి. శర్మ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్ గౌడ్, పోనుగోటి విజయ రామారావు, నల్ల యాదయ్య, పిట్టల శ్రీనివాస్, పందుల రాములు గౌడ్, రాజేందర్ నాయక్, ప%శీ%తంగి లక్ష్మీపతి, నాగేష్ భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## తుంగతుర్తిలో అంగరంగ వైభవంగా శ్రీ రాములోరి కళ్యాణం వేడుకలు

తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 17 జన సముద్రం న్యూస్సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా తుంగతుర్తి మండల కేంద్రం లోని శ్రీ పట్టాభి సీతా రామచంద్ర ఆలయం ముందు సీతారాముల కళ్యాణ మహొూత్సవాన్ని తిలకించడానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి ఏఐసీసీ నాయకులు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ,రామిరెడ్డి సర్వోత్తమ రెడ్డిలు హాజరుకాగా ఆలయ పూజారి కాటూరి రామాచార్యులు శేషు శర్మల ఆధ్వర్యంలో, కళ్యాణ మహొూత్సవ, కార్యక్రమంలో పాల్గొని తలంబ్రాల బియ్యం, పట్టు వస్త్రాలు, భక్తులకు కావాల్సిన ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆరోగ్యంగా ,సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో..... ఓరుగంటి సత్యనారాయణ సంకినేని గోవర్ధన్ రావు మేనేని మాధవరావు దొంగరి గోవర్ధన్, పెద్ద బోయిన అజయ్, రాంబాబు యాదవ్, కొండరాజు, గంగరాజు యాదవ్, అక్కినపల్లి రాములు, నరేష్, రంజిత్, పులిపుంపుల సైదులు గౌడ్ సరస్వతి, జయ, నరసయ్య, మహిళా భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలి

**బిజెపి ప్రభుత్వాన్ని మరియు బారాస ను ఎండగట్టాలి**

**కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న**



తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 17 జన సముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో విలేకర్ల పత్రిక సమావేశంలో తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చింతకుంట్ల వెంకన్న (బి ఎన్) మాట్లాడుతూ...ప్రధాని నరేంద్ర మోడీ అమిత్ షా ఆర్ఎస్ఎస్ ఈ దేశ ప్రజాస్వామ్యంపై కుట్రలు చేస్తున్నాయి దానిలో భాగంగానే రేపు జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో 400 స్థానాలు గెలుస్తుందని చెప్పడం వారి యొక్క మూర?త్వానికి నిదర్శనం ఈ 400 స్థానాల వెనుక బిజెపి ప్రభుత్వం ఒక కుట్ర దాగి ఉంది భారత రాజ్యాంగాన్ని రద్దు చేయాలని అటువంటి ఆలోచన విధానంతో 400 స్థానాలు గెలుస్తున్నామని అట్లయితే భారత రాజ్యాంగాన్ని మార్చవచ్చని ఒక కుట్ర చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం ఎన్ని కుయుక్తులు చేసినా 150 స్థానాల కంటే ఎక్కువ గెలిచే అవకాశం లేదని సర్వేలు చెప్తున్నప్పటికీ వీళ్ల చంకలు గుద్దుకోవడమో హాస్యాస్పదం గత పది సంవత్సరాలలో మోడీ చేసిన అభివృద్ధి ఏమీ కూడా లేదు నల్లధనం బయటికి తీస్తానని చెప్పి చేసింది లేదు కరోనా సమయంలో మెడికల్ డిపార్ట్మెంట్ తోటి ఏర్పాటు చేసుకుని ఎలక్ట్రోరల్ బాండ్ పేరుమీద పార్టీ ఫండ్ జమ చేసుకోవడం జరిగింది కనీసం 6000 కోట్ల రూపాయలు పార్టీ ఖాతాలో ఎలక్ట్రోరల్ బాండ్ పేరు మీద బిజెపి ప్రభుత్వం రావడం జరిగింది. ఇది అబద్ధమా అందుకే ఈసారి ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీకి కేంద్రంలో అధికారాన్ని కట్టబెట్టాలని రాహుల్ గాంధీ ఈ దేశ ప్రధాని చేయాలని దేశ రాష్ట్ర ప్రజలకు విన్నపం చేస్తున్నాం మతం పేరు మీద హిందుత్వం పేరు మీద ఓట్లు అడిగే బీజేపీని ఈ ఎన్నికల్లో ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని కోరుతున్నాం అదేవిధంగా రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు జలగ లాగా పీల్చి పిప్పుచేసి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసింది కాబట్టి ఈ ఎన్నికల్లో రెండు పార్టీలను ఓడించాలి భువనగిరి పార్లమెంటు నుండి క్రమశిక్షణ కలిగినటువంటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాంగ్రెస్ పార్టీలో అంచెలంచెలుగా ఎదిగినటువంటి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలి మరీ ముఖ్యంగా తుంగతుర్తి నియోజకవర్గం ప్రజలకు నా యొక్క విన్నపం తుంగతుర్తి శాసనసభ్యులు మన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మందుల శామ్యూల్ జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ చెవిటి వెంకన్న మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి అదేవిధంగా పార్లమెంటు ఇన్చార్జి ప్రస్తుత మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు...





## తుక్కుగూడలో శ్రీరామ నవమి వేడుకలు కల్యాణోత్సవంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్

జనసముద్రం న్యూస్, మహేశ్వరం ప్రతినిధి(ఏప్రిల్ 17) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ శ్రీశైలం జాతీయ రహదారిపై ఉన్న అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో మాజీ ఎంపీపీ ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ అద్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.స్వామివారి ఎదుర్కోలు అనంతరం పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించిన శ్రీనివాస్ గౌడ్ దంపతులు స్వామివారి కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రాజమౌనీ రాజు ,సుధాకర్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ ముదిరాజ్, ఎ ప్రభాకర్ గౌడ్,కె వెంకట్ స్వామి, మాజీ సర్పంచ్ నరసింహ ముదిరాజ్, బాలరాజ్, హరినాథ్, రమేష్అయ్యప్ప సేవా సమితి సభ్యులు తుక్కుగూడ గ్రామస్తులు తధితరులు పాల్గొన్నారు.

# దక్షిణ అయోధ్య భద్రాచలంలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

## పోటెత్తిన భక్త జన సముద్రం







జన సముద్రం ఏప్రిల్ 17 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.క్రోధి నామ సంవత్సర చైత్ర శుద్ధ శ్రీరామనవమి ఏప్రిల్ 17వ తేదీ నభద్రాచలంలో ప్రతి ఏటా జరిగినట్లే ఆదర్శ దంపతులైన సీతారాముల కళ్యాణం దేవస్థానం వారు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సంవత్సరం శ్రీరామ నవమి ఉత్సవాలను దేవాదాయ ధర్మాదాయ శాఖ తోపాటు రెవెన్యూ ,పోలీస్, పంచాయతీ రాజ్ , హెల్త్ మరియు ఇతర శాఖల ఆధ్వర్యంలో శ్రీరామ నవమికి జరిగేసీతారాముల కళ్యాణం ఏర్పాట్లను వారం రోజులు ముందుగానే ఒక వ్యూహం ప్రకారం నిర్వహించి భక్తుల మెప్పు పొందారు.గత పది సంవత్సరాల నుండి ఎప్పుడు రాని విధంగా ఉభయ తెలుగు రాష్ట్రాలు, ఒరిస్సా ,ఛత్తీస్గడ్ రాష్ట్రాల నుండి సీతారాముల కళ్యాణం తిలకించడానికి ఈ ఏడు అధిక సంఖ్యలో భక్తులు హాజరైనట్లు తెలుస్తోంది. అయోధ్యలో రామాలయం ప్రారంభ మైనందువల్లనో, తెలంగాణలో నూతన ప్రభుత్వం ఏర్పడినందువల్లనో, తెలుగువారి ఇలవేలుపు అయిన సీతారాముల కళ్యాణానికి అత్యధికంగా ప్రజలు హాజం య్యారని భక్తులు భావిస్తున్నారు.న్యాయమూర్తులు, అమాత్యులు, ఇతర ప్రముఖులు పాల్గొని సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని దర్శించి చరించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా, దేవాదాయ కమీషనర్ శ్రీ మంత్రి ప్రగడ. హనుమంతరావు ఐటీడీఏ పీవో శ్రీ ప్రతీక్ జైన్, జిల్లా పోలీస్ సూపర్డెంట్, భద్రాచలం ఏ ఎస్ పి, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, దేవస్థానం ఈవో రమాదేవి. ఎమ్మార్వో శ్రీనివాసరావు, ఈవో గ్రామపంచాయతీ, పోలీస్ సిబ్బంది మొదలగు వారు పర్యవేక్షించారు.శ్రీరామనవమికి భద్రాచలం వచ్చిన వేలాది మంది భక్తులు ముందుగా పవిత్ర గోదావరి నదిలో స్నానాలు చేసి అనంతరం కళ్యాణ మండపం వద్దకు వెళ్లి సీతారాముల కళ్యాణం తిలకించి ఆనంద పరవశులయ్యారు. కళ్యాణ వేడుకలను తిలకిస్తూ జై శ్రీరామ్ జై జై భద్రాచలం సీతా రామ్ అంటూ భక్తులు పెద్ద పెట్టున నినదించారు. సీతారాముల కళ్యాణ వేడుకలు అత్యంత వైభవంగా ముగియడంతో గురువారం జరిగే శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం జయప్రదం కావాలని అధికారులు, భక్తులు కోరుతున్నారు.

# గొల్లపల్లి విరాట్ నగర్ లో ఘనంగా సీతారామచంద్రస్వామి కళ్యాణం కంకణాల వెంకట్ రెడ్డిబిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు

ఏప్రిల్ 17 జనసముద్రం న్యూస్ చింతపల్లి మండలంధర్మాన్ని కాపాడటంలో రామున్ని మించిన దేవుడు లేడని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు.శ్రీరామనవమి పర్వదినాన చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలోని విరాట్ నగర్ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించిన శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....అనంత విశ్వంలో సుమధుర పదం శ్రీరామ నామం అని ఆయన అన్నారు.సీతారాముల విశిష్టతను ఆయన కొనియాడారు. సీతారాముల పవిత్రబంధం భావితరాలకు ఆదర్శమని,శ్రీ రామచంద్రుడి పాలన ప్రపంచ దేశాలకు స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. శ్రీరామ చంద్రస్వామి మధ్యాహ్నం అభిజిత్ ముహూర్తంలో జన్మించాడు.సత్యమార్గాన్ని అనుసరిస్తూ తండ్రి ఆదేశాన్ని పాటించిన రాముడు ఎన్నో కష్టాలు పడ్డాడు. పద్నాలుగేండ్ల పాటు అడవుల్లో ఉన్న తర్వాత అయోధ్య చేరుకున్నాడు.అప్పుడు జరిగిన శ్రీరామ పట్టాభిషేకం చైత్ర శుద్ధ నవమి నాడే జరిగిందని భక్తులు భావిస్తారు.శ్రీ సీతారాముల కల్యాణం జరిగింది కూడా ఇదే రోజే కావడం విశేషం. అందుకే శ్రీరామ నవమి నాడు ఎంతో వైభవంగా సీతారాముల కల్యాణం జరుపుతారు.భక్తులకు పానకం,వడపప్పు పంచిపెడతారని అన్నారు.ఈ కార్యక్రమంలో అనంతుల నర్సింహా,సుంకోజు ఈశ్వరయ్య, మాణిక్యం,రవి, నర్సింహా,లింగ బ్రహ్మం ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిపించుకుందాం

## మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి





మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 17: ప్రతినిధి మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో ఆనంద్ బాగ్ లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పార్లమెంట్ ఇంచార్జి మైనాంపల్లి హన్మంత రావు ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి హాజరు కావడం జరిగింది. అనంతరం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసి సునీతా మహేందర్ రెడ్డి ని గెలిపించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,ఉప్పల్ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి,కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్,జితేంద్ర నాథ్,నాయకులు బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్,జి ఎన్ వి సతిష్ కుమార్,గుండా నిరంజన్,బి కే శ్రీనివాస్,డివిజన్ అధ్యక్షులు సంపత్ గౌడ్,వైనాల ప్రవీణ్, ఉమేష్ సింగ్,వినోద్ యాదవ్, పంజా శ్రీనివాస్ యాదవ్,పిట్ల శ్రీనివాస్, సంతోష్ రాందాస్, సత్యమూర్తి, బాబు,సత్యనారాయణ,సనాది శంకర్,కన్నెమల నాగరాజు,పిట్ల నాగరాజు ,ఫారూక్, ఫరీద్ ,తదితరులు పాల్గొన్నారు

# మాదిగ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న కట్టుకూరి శేఖర్ బాబు






జనసముద్రం న్యూస్.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా .పాల్వంచ మాదిగ సంక్షేమ సంఘం కమిటీ ఆధ్వర్యంలోని పాల్వంచ మార్కెట్ ఏరియాలోని ఎన్టీఆర్ సర్కిల్ లోగల పాత చెప్పుల రిపేర్ దుకాణాల వద్ద జరిగిన మీటింగ్ లో "మా" మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు కటుకూరి శేఖర్ బాబు మాట్లాడుతూ మాదిగ కులస్తులైన అటువంటి చెప్పులు కుట్టే వారికి/ డప్పు కొట్టేవారికి 3116 రూపాయలు మాదిగల చేయూత పే%శీ%క్షన్ అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వమే ఎలక్షన్ కోడ్ అయ్యాక మాదిగల చేయుత పే%శీ%క్షన్ అమలుకు జీవో పాస్ చేయాలని డిమాండ్ చేసిన కటుకూరి శేఖర్ బాబు అన్నారు "ఈ"సమాజములో మాదిగలను చిన్నచూపు చూసినా మాదిగలపై వివక్షత చూపిన వారిని వదిలిపెట్టేది లేదని డప్పు కొట్టే వారికి చెప్పులు కుట్టే వారికి 18 సంవత్సరల వయసు నుండి మాదిగల చేయూత పెంక్షన్ అమలు చేయాలని తెల్ల రేషన్ కార్డు ఉండి డప్పు కొట్టేవారికి చెప్పులు కుట్టే వారికి మాదిగల చేయూత పె%శీ%న్షన్ ఎలక్షన్ కోడ్ అయిన వెంటనే అమలు చేయాలని మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు డిమాండ్ చేసినారు "ఈ" యొక్క కార్యక్రమంలో మాదిగ సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు అలవాల సందీప్, కిన్నెర లక్ష్మణ్, కుంపటి శివ, ధర్మ పురం సహదేవుడు, గంగపురి దుర్గా ప్రసాద్, కటికల రంజిత్ కుమార్, గద్దల రమేష్, కాసర్ల రాజు, ఇమ్మడి సామ్రాట్, నారపోగు ముఖేష్, ధారెల్లి మధు, అల్తురు శ్రీనివాస్, కిన్నెర నవీన్, తడికమల్ల శివ, కిన్నెర ప్రవీణ్ , గుండెపాక నాగరాజు, కటుకూరి కోటేశ్వర రావు, కొత్తపల్లి రవికుమార్, పాల్వంచ చర్మకారుల సంఘం కమిటీ మెంబర్స్ కోట వెంకటేశ్వర్లు, గట్టిగుండె వెంకటరత్నం, సంగపంగ మహేష్, అరిగేల రమేష్, సంగపంగ దుర్గారావు, సంగపంగ గణేష్, సామేలు, రామ కృష్ణ, మాదిగ చేయూత పే%శీ%క్షన్ 3116 అమలు చేయాలనే కార్యక్రమములో తదితరులు పాల్గొన్నారు



## వట్టిపల్లి శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి మాజీ ఎంపిపి అనంత రాజు గౌడ్ గారి ఆర్థిక సహాయం

జనసముద్రం మర్రిగూడ మండలంలోని వట్టిపల్లి గ్రామ పంచాయతీలో ఏక శిలపై వెలిసిన, శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి మర్రిగూడ మాజీ ఎంపిపి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు అనంత రాజు గౌడ్ గారు, 50 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు. వట్టిపల్లి గ్రామ ప్రజలు, పెద్దల అభ్యర్థన మేరకు తన వంతు సహాయాన్ని బుధవారం అందించారు. గతంలో మర్రిగూడకు ఎంపిపిగా విధులు నిర్వహించిన రాజు గౌడ్ గారు, ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన విషయం అందరికి తెలిసినదే... ఈ సందర్భంగా రాజు గౌడ్ గారు మాట్లాడుతూ, భగవంతుడి దయతో ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖంగా జీవించాలని, దైవ ప్రార్థనతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శిరసవాడ బిక్షం, ఉపాధ్యక్షులు మల్లిరెడ్డి నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కొంపల్లి నాగరాజు గౌడ్, కోశాధికారి ఎడ్ల కాశయ్య, కార్యవర్గ సభ్యులు మామిడి సత్యనారి, పెద్దలు సత్తయ్య, రమేష్, మల్లేష్, భాస్కర్ తదితరులు ఉన్నారు.



## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం మహోత్సవం

జనసముద్రం న్యూస్ గాంధారి ఏప్రిల్ 18గాంధారి మండల కేంద్రంలో రామలక్ష్మణ పల్లి గ్రామంలోని సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా సన్నాయి మేళాల మధ్య కళ్యాణం జరిగింది రామలక్ష్మణ పల్లి లో ఎంతో పురాతన కాలం నుండి వస్తున్న సాంప్రదాయం సీతారాముల కళ్యాణం ఎంతో ఘనంగా కనుల విందుగా జరుపుకుంటారు మరియు కళ్యాణ అనంతరం మరుసటి రోజు తెల్లవారుజామున శ్రీరాముని రథంని రామ మందిరం చుట్టూ ఐదు ప్రదక్షణాలు చేసిన తర్వాత గ్రామంలో మల్లయోధులతో కుస్తీ పోటీలు నిర్వహిస్తారు ఈ కుస్తీ పోటీలకు మల్ల యోధులు ఎంతో దూరం నుండి వస్తారు ఈ కుస్తీ పోటీల నిర్వహణలో గ్రామస్తులు అంత కలసికట్టుగా ఈ జాతర నిర్వహిస్తారు వివిధ ప్రాంతాల నుండి చిన్నచిన్న దుకాణ సముదాయాలు మరియు ఊరి ఆడపడుచులు వారి బంధువుల తో ఊరంతా సందడి వాతావరణం నెలకొల్తుంది ఈ కుస్తీ నిర్వహణలో మొదటి బహుమతి 6 నర తులాల వెండి కడియం రెండో బహుమతి 5 తులాల వెండి కడియం గా బహుమతులు ఉంటాయని రామాలయ కమిటీ నిర్ణయించింది ఈ కుస్తీ నిర్వహణ కార్యక్రమంలో వివిధ గ్రామాల మల్ల యోధులు పాల్గొనాలని ఆలయ కమిటీ కోరుకుంటుంది



## కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

జన్నారం జనసముద్రం న్యూస్:మంచిర్యాల జిల్లా జన్నారం మండలం లో బుధవారం రోజున శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు జన్నారం మండల పరిధిలోని పలు గ్రామాలలో ఉన్న శ్రీ రామ మందిరాలలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు .మండల పరిధిలోని పొనకల్, రేండ్లగూడ, తపాలాపూర్, రోటి గూడ, రాంపూర్, గ్రామాలలో శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలను కన్నుల పండుగగా జరిపించారు భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమానికి ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుముజాఫర్ అలీఖాన్, ప్రధాన కార్యదర్శి మాణిక్యం, సీనియర్ నాయకులు మిక్కిలినేని రాజ శేకర్, మోహన్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, బెనెవేని గంగన్న యువజన కాంగ్రెస్ నాయకులు రాహుల్ యాదవ్, షాకీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.



## జన్నారం మండలంలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

జన్నారం జనసముద్రం న్యూస్:మంచిర్యాల జిల్లా జన్నారం మండలం లో బుధవారం రోజున శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు జన్నారం మండల పరిధిలోని పలు గ్రామాలలో ఉన్న శ్రీ రామ మందిరాలలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు .మండల పరిధిలోని పొనకల్, రేండ్లగూడ, తపాలాపూర్, రోటి గూడ, రాంపూర్, గ్రామాలలో శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలను కన్నుల పండుగగా జరిపించారు భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్భూక్యా జాన్సన్ నాయక్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల బిఆర్ఎస్ నాయకులు ఫజల్ ఖాన్, సుల్వా జనార్ధన్, తాళ్లపల్లి రాజేశ్వర్, పొనకల్ తాజా మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం సమాచార హక్కు చట్టం

## రికార్డుల్లేవని అధికారులు తప్పించుకోలేరు



జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్:17 పాలనా సంస్కరణాల రెండవ కమిషన్ మొదటి నివేదికలో "సమాచార హక్కు సూపరిపాలనకు ప్రధాన మార్గం "శీర్షికతో రికార్డుల నిర్వహణకు సంబంధించి పలు సూచనలు చేసింది. సమాచార వ్యవస్థలో ప్రధాన లోపం రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యమేనని కమిషన్ అభిప్రాయపడింది. దేశ వ్యాప్తంగా రికార్డుల సక్రమ నిర్వహణకు రికార్డులను అప్డేట్ చేయడం, రికార్డుల సంరక్షణ, నిర్వహణకు వసతులు కల్పించడం, మాన్యూవల్స్ రూపొందించుకోవడం, పబ్లిక్ రికార్డుల కార్యాలయాలను ఏర్పాటు చేయడం వంటి పలు చర్యలను తీసుకోవాలని సూచించింది. ఇందు కోసం ఐదుళ్లెపాటు ఏటా బర్జెట్ లో ఒక శాతం నిధులను (ఒకే ఒక్కసారికి )కేటాయించాలని కేంద్రప్రభుత్వానికి సిపార్సు చేసింది. ఈ మేరకు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం సిబ్బంది, ప్రజాసమస్యలు, ఫించన్ల మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు కూడా జారీ చేసింది. సమాచార హక్కు అమల్లోకి వచ్చిన తర్వాత రికార్డుల నిర్వహరణకు మరింత ప్రాధాన్యత పెరగడంతో రికార్డుల నిర్వహరణపై ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలను జారీ చేసింది. కార్యాలయంలో ఉండవలసిన రికార్డులు లేకుంటే దానికి ఎవరు బాధ్యత వహిస్తారని సమాచార కమిషన్ నిలదీస్తుంది. రికార్డులను సక్రమంగా నిర్వహించడం ప్రతి కార్యాలయ ఉన్నతధికారి ప్రధాన కర్తవ్యం అని కేంద్ర ప్రభుత్వం సిబ్బంది, ప్రజాసమస్యలు, ఫించన్ల మంత్రిత్వ శాఖ జారీ చేసిన కార్యాలయం మెమోరాండామ్ (నెం :-1/33/2007-ఐ. ఆర్ తేది :-14-11-2007)లో స్పష్టం చేసింది.







దీనివల్ల రికార్డులు లేవని, కనిపించడం లేదని సమాధానం చెప్పి తప్పించుకోవడం అధికారులకు కుదరదు. సమాచారాన్ని అందజేసేందుకు అవసరమైన రికార్డులను తయారు చేసి. ఆ తర్వాత ఆ సమాచారాన్ని దరఖాస్తుదారునికి సత్వరమే అందజేయాల్సి ఉంటుంది. ఇదే విషయాన్ని స్పష్టం చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ శాఖలకు సర్క్యులర్ (యు.ఒ. నోట్ నెం :30301/ఆర్. టీ. ఐ. ఎ /జిపిఎం %ఆ%ఎఆర్ 07-1 తేది :-07-12-2007)జారీ చేసింది. ముఖ్యగమనిక :-(అందుబాటులో లేదు/లభ్యంగా లేదు/తప్పుడు స్థలంలో ఉంచుట/కనబడకపోవుట/పైలు పోయిందని చెప్పుట క్షమించదగినది కాదు, చోరీ కాబడిన/పైల్స్, ప్రభుత్వ పత్రాలకు బాధ్యులైనా వ్యక్తులపై క్రిమినల్ చర్యలు తీసుకోవడానికి ప్రాథమిక సమాచార నివేదిక పోలీస్ స్టేషన్ లో దాఖలు చేయాలనీ మిషా సింగ్ వెర్సస్ భారత ప్రభుత్వ పర్యావరణం, అదువుల మంత్రిత్వ శాఖ కేసు(సీఐసీ/ డబ్ల్యుయ్యబి/ సీ/2006/00102, తేది :-09-06-2006)లో కేంద్ర సమాచార కమిషన్ పర్యావణం, అడవులు మంత్రిత్వ శాఖను ఆదేశిస్తూ తీర్పు ఇచ్చింది, అదే విదంగా ఇటీవల కేంద్ర సమాచార కమిషన్ ఓ అప్పీల్ (పైలు నెం, సీఐసీ /ఏడి/ఏ /2012/003063-ఎస్ఎ తేది :-26-02-2014)లోను,ఎ పి సమాచార కమిషన్ ఇంకొక్క అప్పీల్ (నెం.17073/ఎస్ఐసీ-ఎస్ పీ ఆర్ /2013 తేది :-29-10-2013)లో ఇదే విషయమై తీర్పులు విలువడ్డాయి.) ఎఫ్ డబ్లు ఓ. ఆర్ టీ ఐ రాష్ట్ర అధ్యక్షులు కొర్ర. కిషన్నాయక్ ప్రజల అవగాహన కోసం తెలిపారు

# జై శ్రీరామ్ శ్రీరామనవమి పండుగ విశేషం

అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ న్యూస్ రిపోర్టర్ ఏప్రిల్ 17 జన సముద్రం న్యూస్ త్రేతాయుగ కాలం నుంచి ఇప్పటివరకు. లక్షలాది సంవత్సరాలు గడిచిపోతున్న. సమస్త హైందవులు. సాంప్రదాయానుసారం. ధర్మబద్ధంగా .ప్రతి సంవత్సరం వచ్చేటువంటి "శ్రీరామనవమి" ని పురస్కరించుకుని సమస్త జనులందరూ అన్ని రాష్ట్రాలలోనూ. వైభవోపేతంగా ప్రతి ఇంట నూతన వస్త్రములను ధరించి ఇంటిల్లపాది పండగ వాతావరణాన్ని ఏర్పాటు చేసుకొని మామిడి తోరణాలతోనూ పుష్పాలంకారంతోనూ ఆనందోత్సాహాలతో ఆయా గ్రామాల. అనుగుణాన్ని బట్టి ప్రతిరామాలయంలోనూ ప్రతి గ్రామంలోనూ అంగరంగ వైభవంగా శ్రీరామనవమి పురస్కరించుకొని ఈనాటి నుంచి .9 రోజుల కాలం కొన్ని గ్రామాలలో. 11 రోజుల మరికొన్ని గ్రామాలలో. 13 రోజుల . కొన్ని గ్రామాలలో. నియమ నిబంధనలతో నియమ నిష్టలతో "శ్రీరాముని" ఆరాధించి ప్రతిరోజు ఆయా గ్రామాలలో ఉత్సవాలు చేసుకొనుట .మన సమస్త హైందవుల యొక్క ధర్మం అటువంటి పవిత్ర దినములలో లోక కళ్యాణార్థం ప్రతిరోజు ఉదయం సాయంకాలంలో ధూపదీప నైవేద్యములతో గ్రామమంతా ఆ శ్రీరామచంద్రుని నైవేద్యాన్ని. ప్రసాదంగా పంచి సాయంకాల సమయాలలో. శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించి. శ్రీరాములవారిని పట్టాభిషిక్తుడై ఉన్నటువంటి చిత్రపటంతో గాని విగ్రహాలతో గాని ఊరేగించి .భగవన్నామ .భజన. కీర్తనలతో. అంగరంగ వైభవంగా అలంకారంతో. సర్వేజనా సుఖినోభవంతు అని వైభవంగా "శ్రీరామనవమిని" జరుప ుకుంటున్నారు శాస్త్రియంగా. శాస్త్రయు క్తంగా. మంత్రోక్తంగా. జరుపుతూ వస్తూ ఉన్నారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడుసాక్షాత్తు శ్రీరామచంద్రమూర్తి యొక్క కృప అందరికీ కలిగి పాడిపంటలతోనూ పశుపక్షాధులతోనూ సమస్త ప్రజలు. ఆయురా రోగ్య ములతో. సుఖశాంతులతో ఉండాలని కోరుకునేటువంటి పండగే. శ్రీరామనవమి. ధర్మ పరిపాలనకు నాంది శ్రీ రామచంద్రమూర్తి .అది ప్రస్తుత పాలకులు అందరూ మరిచిపోయారు. దోచుకోవటం దాచుకోవటమే లక్ష్యంగా పరిపాలిస్తూ ఉన్నారు .ప్రస్తుతం పరిపాలకులు ఆ వైఖరినీ మార్చుకోవాలి . దేశం సుభిక్షంగా ఉంటుంది.) అటువంటి మహిమాన్వితమైనది శ్రీరామనవమి. మరొక ముఖ్య అంశం:- గత 500 సంవత్సరాల క్రితము నుంచి అయోధ్య రామ మందిరం నిర్మాణం కోసం సాయ శక్తుల ప్రయత్నించి. గత జనవరి 22న " శ్రీ బాలరామచంద్ర మూర్తిని" ప్రతిష్టించుకున్న తర్వాత. ఈ శ్రీరామనవమి మొదటి శ్రీరామనవమి కనుక అన్ని చోట్ల వైభవోపేతంగా ఆనందోత్సాహాలతో. శ్రీ రామ్ జయరాం. జయ జయ రామ్ ... సమస్త జనులు. జయ మంత్రాన్ని పలుకుతూ మరింత సంతోషంగా జరుపుకొనుచున్నారు. శ్రీరామరాజ్యం. ధర్మ పరిపాలన మళ్లీ వస్తుందని. ధర్మకాలం వస్తుందని ఆశిస్తూ... సర్వేజనామ్ సుఖినో భవంతు. ..సమస్త భారతదేశ ప్రజలందరూ కూడా ధర్మానికి ఒడిగట్టి. ధర్మానికి మద్దతు తెలపగలరు అని ఆశిస్తూ.... శ్రీరామరక్ష.



# రైల్వేకోడూరు నియోజకవర్గం బైనపల్లి పంచాయతీలో .

# .శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలో పాల్గొన్న "ముక్కా వారి ఫ్యామిలీ"

## పలు గ్రామాలలో ...శ్రీ సీత రాములవారిని దర్శించుకున్న.. "ముక్క రూపానంద రెడ్డి, సతీమణి అన్నపూర్ణాదేవి వరలక్ష్మి వారు"

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఏప్రిల్ 17 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో రైల్వే కోడూరు పట్టణమునందు బైనపల్లి పంచాయతీలోబైనపల్లి,ఓబనపల్లి, ఓబునపల్లి హరిజనవాడ, అరుంధతివాడ, ఎర్ర మిట్ట కాలనీలోని శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవ వేడుకలో సతి సమేతంగా పాల్గొన్న రైల్వే కోడూరు టీడీపీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి కళ్యాణ మహోత్సవ వేడుకకు హాజరైన "ముక్కా రూపానంద రెడ్డి సతీమణి అన్నపూర్ణాదేవి వరలక్ష్మి వారు" దంపతులను ఆహ్వానించిన ప్రేమ్ చంద్, వినోద్ కుమార్,గడికోట సుబ్బరాయుడు, కస్తూరి రాజయ్య నాయుడు, సుబ్బయ్య గారి చంద్ర, గడికోట రాజేంద్ర, బాలు నాగేంద్ర, గడికోట మోహన్ సాయి, గడికోట మధు,పోలిన గణేష్,చంద్రశేఖర్, కస్తూరి సుబ్బరాయుడు,బైనపల్లి యువత, మరియు బైనపల్లి ఆలయ కమిటీ.చంద్రశేఖర్, కస్తూరి సుబ్బరాయుడు,కస్తూరి చంద్ర, గడికోట రాజేంద్ర, గడికోట సుబ్బరాయుడు, కస్తూరి ఈశ్వరయ్య, కూకట్ల ఈశ్వరయ్య , సర్పంచ్ లలితమ్మ, నాగభూషణం, నారాయణ, యశ్వంత్, నగిరిపాటి నాగేశ్వర తదితరులు ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో బత్తిని వేణుగోపాల్ రెడ్డి, మైసురవారిల్లి సర్పంచ్ సంయుక్త ఇతర కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మాచర్లలో వైభవంగా జరిగిన సీతారాముల వారి కళ్యాణం

## కుటుంబ సమేతంగా హాజరైన ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి





జనసముద్రంన్యూస్ , ఏప్రిల్ 17 , పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం , మాచర్ల టౌన్ . పట్టణంలోని మెయిన్ రోడ్ లో గల శ్రీ కోదండ రామస్వామి వారి దేవస్థానంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మరియు వారి సతీమణి రమ వచ్చి కుటుంబ సమేతంగా హాజరయ్యారు . ఈ కార్యక్రమంలో పిన్నెల్లి కుటుంబ సభ్యులతో పాటు, చలమారెడ్డి కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వడపప్పు , పానకము భక్తులకు అందించారు. మాచర్ల పాత ఊర్లో బురుజు వద్ద ప్రతి సంవత్సరము శ్రీ సీతారాముల కళ్యాణము ఎంతో వైభవంగా జరిపేవారు. పాత ఊర్లోని బురుజు వద్ద గల శ్రీ సీతారామ స్వామి దేవస్థానంలో వేంచేసి ఉన్న సీతారాముల వారి కళ్యాణం ఎంతో వైభవంగా అర్చక స్వాములు పూజారుల వేదమంత్రాలతో అట్టహాసంగా పెద్దల సమక్షంలో కమిటీ వారి సహకారంతో జరిగినది. ఈ కార్యక్రమంలో కమిటీ వారి సమక్షంలో మహా అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కమిటీ వారు నిర్వహించిన శ్రీ సీతారామస్వామి వారి కళ్యాణం మహోత్సవ కార్యక్రమంలో రెబ్బలపల్లి భాస్కరరావు, వారి కుటుంబ సభ్యులు, మరియు కంభంపాటి శివప్రసాద్ వారి కుటుంబ సభ్యులతో కలిసి పీటలపై కూర్చుని వేదమంత్రాల సాక్షిగా స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం జరిపించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రెబ్బలపల్లి రాంబాబు, బాలకృష్ణ , బాలేశ్వరరావు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బాలు నాయక్



జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్:17 కొండమల్లేపల్లి మండలం కొలుముంతల్ పహాడ్ లోని మంత్రియ తండా గ్రామానికి చెందిన రామావత్ లచ్చిరామ్ బావోజీ రాత్రి 2:00 గంటలకు హార్ట్ ఎటాక్ తో మృతి చెందిన విషయం తెలుసుకునీ భౌతిక పార్థివదేహానికి నివాళులు అర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, భరోసా కల్పించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, ఎంపీపీజా నియాదవ్,పిఏసీఎస్ చైర్మన్ డా.దూదిపాల వేణుధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి,ఎంపిటిసి రామావత్ జగన్నాయక్, మాజీ సర్పంచ్ రామావత్ రవినాయక్,మాడ్గుల యాదగిరి,రామావత్ లాలు నాయక్,రామావత్ భాస్కర్ నాయక్,జేమ్లా నాయక్,వశిరామ్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు వైఎస్ఆర్ పార్టీ కాంగ్రెస్

# అభ్యర్థి ఆళ్లనాని నామినేషన్ రూట్ మ్యాప్



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 17 ఏలూరు, 18 - 04 - 24 గురువారం మాజీ ఉప ముఖ్య మంత్రి, వై. ఎస్. ఆర్. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆళ్ల నాని ఏలూరు వై. ఎస్. ఆర్. కాంగ్రెస్ పార్టీ ఎమ్. ఎల్. ఏ. అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తారు. ఈ కార్యక్రమం శ్రీరామ్ నగర్ ఎమ్. ఎల్. ఏ. క్యాంప్ కార్యాలయం నుండి ఉదయం 8.30 గంటలకు ప్రారంభం మై పాదయాత్ర గా అమినాపేట, అశోక్ నగర్, డి. మార్ట్, సుబ్బమ్మ దేవి స్కూల్, 12 పంపుల సెంటర్, ఏ.కే.జి. సెంటర్, కొత్తపేట శ్రీ నూకాలమ్మ గుడి సెంటర్, ఆదివారపు పేట శివాలయం, స్టేడియం సెంటర్, సి. ఎస్. ఐ. చర్చి స్కూల్, ఫ్లయ్ ఓవర్ మీదుగా పాత బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం, పళ్ళ ( పాత ) వంతెన, బిర్లాభవన్ సెంటర్, గడియారపు స్థంభం వద్ద నుండి ఎమ్. ఆర్. ఓ. కార్యాలయానికి చేరుకొని ఆళ్ల నాని నామినేషన్ దాఖలు చేస్తారు.



## ఊహించిన రీతిలో వాలంటరీ జీవితాలను మెరుగుపడే విధంగా రూపు కల్పన చేస్తా. ఏలూరు వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థి ఆళ్లనాని భరోసా

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 17 ఏలూరు, ఏప్రిల్ 17 ు ప్రజలకు సంక్షేమం దూరం చేసేందుకు కుటిల బుద్ధితో చంద్రబాబు కూటమి వాలంటీర్ల పై లేని పోని ఆరోపణలు, అబండాలు వేస్తూ వాలంటీర్లను కించ పరుస్తున్నారని మాజీ ఉప ముఖ్య మంత్రి, ఎమ్. ఎల్. ఏ. ఆళ్ళ నాని ఆరోపించారు. బుధవారం శ్రీరామ్ నగర్, ఎమ్. ఎల్. ఏ. క్యాంప్ కార్యాలయం లో 29 డివిజన్ కు చెందిన 27 మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేసి, ఎమ్. ఎల్. ఏ. క్యాంప్ కార్యాలయంలో ఎమ్. ఎల్. ఏ. ఆళ్ల నానిని కలసి సి. ఎమ్. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి మద్దతుగా తాము రాజీనామ విషయం తెలియజేసారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా రాజీనామా చేసిన వాలంటీర్లనుద్దేశించి ఆళ్ల నాని మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు సంక్షేమం అందించే అనుసంధాన కర్తలు, సేవకులు వాలంటీర్లని, ప్రజలకు సంక్షేమం దూరం చేసేందుకే చంద్రబాబు కూటమి వాలంటీర్ల పై లేనిపోని అబండాలు వేసి ఆరోపణలు చేస్తూ కించపరుస్తున్నారని, వాలంటీర్ల స్వచ్ఛంద రాజీనామా వారి త్యాగం, సాహసాన్ని నాని ప్రసంశించి, రానున్న ప్రభుత్వంలో జగన్ మోహనరెడ్డి మళ్ళీ ముఖ్య మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే వాలంటీర్ వ్యవస్థ పునరుద్దరణ చేసి,ఊహించని రీతిలో వాలంటీర్ల జీవితాలు మెరుగు పడే విధంగా రూపకల్పన చేస్తారని, ఆళ్ల నాని భరోసా ఇచ్చారు. కోలా భాస్కరరావు, మీడియా కో ఆర్డినేటర్, వై. ఎస్. ఆర్. సి. పి.



## ముటుకూరు లో గల శ్రీ సీతారామస్వామి దేవస్థానం లో వైభవంగా జరిగిన కళ్యాణ మహోత్సవం



జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 17, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, దుర్గి మండలం. మండలంలోని ముటుకూరు గ్రామంలోని శ్రీ సీతారామస్వామి దేవస్థానం లో వేంచేసి యున్న సీతారాముల వారి కళ్యాణం వైభవంగా జరిగింది . ఈ కళ్యాణ కార్యక్రమం గ్రామ పూజారి శివయ్య , అర్చక స్వాములు నాగార్జున , గోపవరపు మల్లిఖార్జున, పోతురాజు మాస్టారు ఆధ్వర్యంలో మరియు గ్రామ పెద్దలు సమక్షంలో వారి సహకారంతో జరిగినది. ఈ సందర్భంగా వడపప్పు, పానకం భక్తులకు అందించారు.



## రెడ్డి పోగు చిన రాములు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన కొమెర

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 17, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల. పట్టణంలోని 6వ వార్డు కి చెందిన రెడ్డి పోగు చిన్న రాములు అనారోగ్యంతో మరణించారు ఈ విషయం తెలుసుకున్న జూలకంటి బ్రహ్మానంద రెడ్డి మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించటం జరిగింది . పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## పట్లవీడు లో వైభవంగా జరిగిన సీతారాముల కళ్యాణం

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 17, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం.మండలంలోని పట్లవీడు గ్రామంలో శ్రీరామ నవమి వేడుకలు బుధవారం జరిగాయి . ఈ సందర్భంగా గ్రామంలో గల రాముల వారి గుడి వద్ద వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య గ్రామ పెద్దల సమక్షంలో శ్రీ సీతారామస్వామి వారి కళ్యాణ మహోత్సవం బుధవారం కనుల విందుగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవం సందర్భంగా వడపప్పు, పానకం , పులిహోర భక్తులకు అందించారు . ఈ కార్యక్రమంలో దేవాలయ పూజారి , పట్లవీడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## యర్రబాలెం లో వైభవంగా జరిగిన సీతారాముల కళ్యాణం

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 17, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం.మండలంలోని యర్రబాలెంలో గల రాముల వారి గుడి వద్ద సీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది . ఆలయ పూజారి సాయి అయ్యగారు ప్రత్యేక పూజలు అనంతరం స్వాముల వారి కళ్యాణం జరిపించారు . వేద మంత్రోచ్చారణ మధ్య గ్రామ పెద్దల సమక్షంలో శ్రీ సీతారామస్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ సన్నిధిలో గ్రామానికి చెందిన కొన్ని జంటలు పీటలపై కూర్చొని స్వామి వారి కళ్యాణాన్ని తిలకించారు . అలాగే స్వామి వారి కళ్యాణ ఘట్టాన్ని చూడటానికి వచ్చిన భక్తులకు జీడిపప్పు , పానకం అందించారు . ఆలయ సన్నిధిలో మహా అన్నదానం ఏర్పాటు చేశారు . భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారు . ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో సాయి అయ్యగారు , గ్రామ పెద్దలు , యువకులు , మహిళలు , పిల్లలు పాల్గొన్నారు .



## పూజలు నిర్వహిస్తున్న ఆలయ పూజారి శేషఫణి శర్మ చౌటపల్లి ఆంజనేయ స్వామికి విశేష పూజలు

జన సముద్రం న్యూస్,ఏప్రిల్ 17 పుల్లల చెరువు.మండలంలోని చౌటపల్లి లో వెలసిన ప్రసన్న ఆంజనేయ స్వామికి శ్రీరామనవమి పండుగ సందర్భంగా బుధవారం విశేషపూజలు నిర్వహించారు.ఆంజనేయ స్వామిని,నాగేంద్ర స్వాములను భక్తులు భక్తిశ్రద్ధలతో పూజల నిర్వహించారు.ఆంజనేయ,నాగేంద్ర స్వాములను భక్తితో పూజించి నైవేద్యాలు సమర్పించారు.ఆలయ పూజారి కా సులనాటి.శేషఫణి శర్మ స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు.గ్రామస్థులు అన్నదానం నిర్వహించారుమండల కేంద్రమైన పుల్లల చేరువులోని కోదండ రామ స్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు స్వామి,అమ్మవార్లను భక్తి శ్రద్ధలతో పూజించారు.ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు.

# పవన్ కళ్యాణ్...ఆశీర్వాదాలతో "బీ" ఫారం...తీసుకున్న "జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరవ శ్రీధర్"

### "భీ" ఫారం.. తీసుకున్నాడు, అని తెలిసిన వెంటనే అధికార పార్టీలో నుండి వలసల పర్వం మొదలు

### రాజంపేట బిజెపి ఎంపీ మాజీ సీఎం "నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి" రైల్వే కోడూర్ జనసేన అసెంబ్లీ అభ్యర్థి "అరవ శ్రీధర్" గెలుపు ఖాయం అంటున్న విశ్లేషకులు

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఏప్రిల్ 17 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఉమ్మడి ఎన్డీఏ జనసేన పార్టీ తరఫున ముక్క వారి పల్లి సర్పంచ్ ఆరవ శ్రీధర్ ను రైల్వే కోడూర్ జనసేన పార్టీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రకటించడం జరిగినది ప్రకటించిన మరుదినం నుండి ఎండను కూడా లెక్క చేయకుండా రోజుకో 12 గంటల పాటు శ్రమిస్తున్నాడు తెలుగుదేశం ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి నాయకత్వన ఉమ్మడి పార్టీల కలుపుకునే ముందుకు సాగుతూ పల్లె లోను అర్వ శ్రీధర్ కి బ్రహ్మ రథం పడుతూ ప్రజలు స్వాగతం పలుకుతున్నారు ప్రతి పల్లెలోనూ ప్రతి ఒకరిని కలుపుకుంటూ పోతే అనురాగాన్ని ఆప్యాయతను పంచుతూ అవ్వ తాతల దగ్గర కూర్చొని వాళ్ళ కష్టాలను తెలుసుకుంటూ వాళ్ల కష్టాలు తీరుస్తానంటూ భరోసా ఇస్తూ వాళ్ళ ఆశీర్వాదం తీసుకుని ముందుకెళ్తున్న జనసేన ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ కి 17/4/2024 తేదీన జనసేన నాయకుడు అధ్యక్షులు పవన్ కళ్యాణ్ "భీ" ఫారం... ఇవ్వడం జరిగినది, ఆర్వో శ్రీధర్ "బీ "ఫోరం తీసుకున్న తర్వాత ఆ మనసున్న మహారాజు "పవన్ కళ్యాణ్" ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగినది.. తరువాత శ్రీధర్ మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గం నుండి జనసేన పార్టీని గెలుచుకొని జనసేన నాయకుడైనటువంటి "పవన్ కళ్యాణ్ కి" బహుమతిగా ఇస్తానని చెప్పడం జరిగినది.. ఆ మాట విన్న తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు తప్పట్లు తడుతూ జేజేలు పలికారు అరవ శ్రీధర్" బీ"ఫామ్ ...తీసుకున్నాడని తెలిసిన వెంటనే రైల్వే కోడూర్ నియోజకవర్గంలోని వైసీపీ రెబెల్ క్యాండిడేట్స్ "తెలుగుదేశం ఇంచార్జ్ ముక్కారూ పానందరెడ్డిని" కలిసి కృతజ్ఞతలు చెప్పడం జరిగినది.



# ధర్మం, న్యాయం, కరుణ, స్వీయ నియంత్రణ, మాటకు కట్టుబడటం ధైర్యం, పరాక్రమం, విలువలు ఇది శ్రీ రాముడంటే -టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఏప్రిల్.17.రామ మార్గం సర్వ మానవాళికి ఆదర్శం వాడవాడల ఎంతో వైభవంగా జరిగిన శ్రీరామనవమి పర్వదిన వేడుకలు – శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొనడం మహాభాగ్యం గుడివాడ టిడిపి కార్యాలయం (ప్రజా వేదిక)లో పార్టీ నేతలతో కలిసి శ్రీరామనవమి పూజ కార్యక్రమాలు నిర్వహించిన రాము. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావులతో కలిసి గుడివాడ పట్టణంలో వాడ వాడల అత్యంత వైభవంగా జరిగిన శ్రీరామనవమి వేడుకలు మరియు – శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న వెనిగండ్ల రాము. గుడివాడలో వెనిగండ్ల రాము కార్యక్రమ వివరాలు 34 వార్డు ఫ్రెండ్స్ అండ్ ఫ్రెండ్ సర్కిల్ మరియు భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించిన రాము. 35 వార్డు కొత్త మురళి మరియు భక్త బృందం ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించిన రాము. కరూర్ వైశ్యా బ్యాంక్ రోడ్డులోని శ్రీ కోదండ రామాలయంలో జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొని, వేద పండితుల ఆశీస్సులు తీసుకున్న రాము. 28 వార్డు ఇందిరానగర్ కాలనీలో శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి దేవస్థానం సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించిన రాము. 21 వార్డులోని శ్రీ కోదండ రామాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొని భక్తులకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన రాము. రైతు బజార్ గల శ్రీ దత్త ఆంజనేయ స్వామి ఫ్రూట్స్ ట్రెండ్స్ ఆధ్వర్యంలో జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొని భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించిన రాము. పెద్ద కాలువ సెంటర్ పామర్రు రోడ్డు గల సి డబ్ల్యూ సి ముఠా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకలు, శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొని కార్మిక సోదరులతో కలిసి అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించిన రాము. 18 వార్డులో కాకర్ల వీధి ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో జరిగిన శ్రీరామనవమి పర్వదిన వేడుకలు మరియు శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన రాము. రాజేంద్రనగర్ భక్తబృందం ఆధ్వర్యంలో టీటీడీ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొని వేద పండితుల వద్ద ఆశీస్సులు తీసుకున్న రాము, భక్త బృందం సభ్యులతో కలిసి అన్న



ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభిన రాము. శ్రీరామచంద్రమూర్తి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి వెనిగండ్ల రాము పాయింట్స్ భక్త జనంతో కలిసి శ్రీరామనవమి వేడుకలు – శ్రీ సీతారాముల కళ్యాణ పూజల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉంది. త్రేతాయుగం నాటి రామరాజ్యం గురించి ఇప్పటికీ మాట్లాడుకుంటున్నాం అంటే దానికి కారణం... ప్రజల మనోభావాలకు అనుగుణంగా శ్రీరాముని పాలన సాగింది.పాలకులు తన కుటుంబం కంటే ప్రజల ఆనందమే ముఖ్యమని భావించాలని రామ కథ చెబుతోంది.అటువంటి వారి పాలనలోనే ఊరు పచ్చగా ఉంటుంది. సమాజంలో శాంతి వెల్లివిరుస్తుంది. మరి కొద్ది రోజుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అటువంటి సుభిక్షమైన, సుఖశాంతులతో కూడిన రామరాజ్యం నాటి పాలన రావాలని శ్రీరామచంద్రస్వామిని కోరుకుంటున్నాను. శ్రీరాముడి ఆశీస్సులతో భవిష్యత్తులో ప్రజలకు మంచి పాలన అందాలని ప్రార్థిస్తున్నాను. నేడు తనతోపాటు శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న భక్తులకు, ఆశీస్సులు అందించిన వేద పండితులకు ధన్యవాదాలు.పూజా కార్యక్రమాల్లో రాముతో పాటుగా పలువురు టిడిపి నాయకులు, ఆయా వార్డుల పెద్దలు, భక్త బృందం కమిటీ సభ్యులు, దేవాలయాల కమిటీల పెద్దలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

### నూతన పట్టు వస్త్రాలు అందజేసిన బిజెపి నల్గొండ జిల్లా పార్లమెంటు అభ్యర్థి శ్రీ శానంపూడి సైదిరెడ్డి

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్:17 అయోధ్య రామ మందిర నిర్మాణం శ్రీ బాల రాముని ప్రతిష్ఠ తర్వాత మొదటి శ్రీరామనవమి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణ పురోహితులు శ్రీఆంజనేయులు శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నటువంటి సీతారాముల కళ్యాణం మహోత్సవానికి నూతన పట్టు వస్త్రాలు భారతీయ జనతా పార్టీ దేవరకొండ పట్టణ శాఖ ఆధ్వర్యంలో సమర్పించడం జరిగింది. ఇట్టి నూతన పట్టు వస్త్రాలు నల్గొండ జిల్లా పార్లమెంటు అభ్యర్థి సానంపూడి సైదిరెడ్డి బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్, జిల్లా కార్యదర్శి వస్కుల సుధాకర్, ఓబిసి మస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేతాల వెంకటేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి జల్దా భాస్కర్, పట్టణ ఉపాధ్యక్షులు ఇడం రవి కుమార్, గంజి హరి ,కార్యదర్శులు గీతా రాణి, అప్పం అజయ్,



యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు పొలగోని గణేష్, భక్తుల గోపి ,తదితర బిజెపి కార్యకర్తలుపాల్గొనడం జరిగింది.

# నెమరగోముల గ్రామంలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.17,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం నెమరగోములలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం గ్రామ పురోహితులు గౌరీభట్ల విజయకుమార్ శర్మ ప్రమోద్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.కళ్యాణంలో పాల్గొన్న పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి దంపతులు,మాజీ ఉపసర్పంచ్ కృష్ణ దంపతులు,గ్రామ పెద్దలు సంకూరి ఆంజనేయులు దంపతులు,బండారి నరసింహస్వామి దంపతులు,ఆమిదాల రవికుమార్ గౌడ్ దంపతులు,ఊదరి అచ్చయ్య యాదవ్ దంపతులు.కళ్యాణం అనంతరం భక్తులకు మదాసు క్రాంతికుమార్–ప్రియాంక దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్%ు%పిఏసిఎస్ డైరెక్టర్ సంకూరి నాగరాజు,మాజీ ఎంపీపీ సంకూరి పెంటయ్య,ఆలయ కమిటీ సభ్యులు సంకూరి బాలయ్య,ఆమిదాల చంద్రయ్య గౌడ్,ఆమిదాల సంజీవ గౌడ్,మడ్డి నరసింహ,ఆమిదాల రాజేందర్గౌడ్,నాయకులు సంకూరి కృష్ణ,తంతరపల్లి రాంచందర్ గౌడ్, సుంకరి యాదిరెడ్డి,సుంకరి మహేందర్ రెడ్డి,తంతరపల్లి భాస్కర్ గౌడ్,ఆమిదాల శ్రీధర్ గౌడ్, ఆమిదాల మల్లేష్ గౌడ్,కుంచారపు కృష్ణ,ఆమిదాల శ్రీకాంత్ గౌడ్, బండారి శశికాంత్ గౌడ్,రాజు గౌడ్,ఆమిదాల శేఖర్ గౌడ్,చేగూరి రమనంద్,సంకూరి



సంతోష్,మడ్డి సురేష్,ఫానిందర్,సుంకరి మధుసూదన్ రెడ్డి,నామాల నవీన్,బోదాసు గండయ్య,గడ్డం ఈశ్వర్,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీరాముని ఆశీస్సులు అందరిపై ఎల్లవేళలా ఉండాలి

### నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్:17శ్రీరాముని ఆశీస్సులు మనందరిపై ఎల్లవేళలా ఉండాలి అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం శ్రీ రామ నవమి సందర్భంగా దేవరకొండ పట్టణంలోని కోదండ రామాలయంలో కళ్యాణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వసంత రుతువులో చైత్ర శుద్ధ నవమి రోజున ప్రతిఏటా వైభవోపేతంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించుకుంటారని అన్నారు. లోక కళ్యాణం కోసం ఎన్నోత్యాగాలను కోర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమైనదని,రాబోయే తరాలకు ఆదర్శనీయమైనదని తెలిపారు.సీతారాముల ఆశీస్సులు ప్రజలకు ఉండాలని, ప్రజలందరూ



సుఖ సంతోషాలతో జీవనం సాగించేలా దీవించాలని సీతారామచంద్రమూర్తులను ప్రార్థించనున్నట్టు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గాజుల ఆంజనేయులు, చంద్రమౌళి, గాజుల రాజేష్,బొద్దుపల్లి కృష్ణ,ఎన్ ఎన్ చారి,మురళి తదితరులు పాల్గొన్నారు.

# మోకాళ్ళ మురళీకృష్ణ నామినేషన్ కార్యక్రమానికి తరలి రండి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 17 పార్లమెంట్ ఎన్నికల కన్వీనర్ జే సీతారామయ్య సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి మోకాళ్ళ మురళీకృష్ణ 23-4-2024న నామినేషన్ వేస్తున్నారని, ఈ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు, శ్రేణులు తరలిరావాలని పార్లమెంటు ఎన్నికల కమిటీ కన్వీనర్ జే సీతారామయ్య పిలుపునిచ్చారు. మహబూబాబాద్ పార్టీ కార్యాలయంలో జడ సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన పార్లమెంట్ ఎన్నికల స్టీరింగ్ కమిటీ సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈఎన్నికలలో అధికార బిజెపి దాని మిత్రులు ప్రజలను మభ్యపెట్టి తిరిగి గద్దెనెక్కాలని ప్రయత్నిస్తున్నారని, మతోన్మాద ఫాసిస్టు బిజెపిని, తన మిత్రులను ఈ ఎన్నికల్లో ఓడించాలని ఆయన అన్నారు. పార్లమెంటు పరిధిలో గత ఐదు దశాబ్దాలుగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో అలుపెరుగని పోరాటాలు నిర్వహించామని, లక్షలాది ఎకరాల భూమిని ప్రజలకు సాధించి పెట్టామని, ప్రజలపై కొనసాగుతున్న దోపిడీ అణిచివేతలను పార్టీ నాయకత్వంలో అడ్డుకున్నామని, ప్రజా పోరాటాల్లో అగ్ర భాగాన ఉన్న న్యూ డెమోక్రసీని ఈ ఎన్నికల్లో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. బూర్జువా పార్టీల ప్రలోభాలను తిరస్కరించి విప్లవ పార్టీ అభ్యర్థి మోకాళ్ళ మురళీకృష్ణను గెలిపించాలని, అందుకోసం రెండు పార్టీల కార్యకర్తలు



కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎన్నికల కమిటీ కోకన్వీనర్ బండారి ఐలయ్య, పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి మోకాళ్ళ మురళీకృష్ణ, పార్లమెంట్ ఎన్నికల ఏజెంట్ గౌని ఐలయ్య, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఇరు సంస్థల నాయకులు ఇడంపాక శ్రీశైలం, తుపాకుల నాగేశ్వరరావు, యాకన్న, గౌని నాగేశ్వరరావు, హెచ్ లింగయ్య, ఊడుగుల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## పోగిళ్ళ శ్రీ తుల్జా భవాని నూతన ఆలయ నిర్మానం

### 100116/- రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన

### బీ అర్ యస్ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్:17దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండల పరిధిలోని పోగిళ్ళ గ్రామాల్లో నూతనంగా నిర్మించనున్న శ్రీ తుల్జ భవాని నూతన ఆలయ నిర్మాణాన్ని తన వంతు సహాయంగా బీ అర్ యస్ రాష్ట్ర నాయకులు వడ్త్య రమేష్ నాయక్ ఒక లక్ష నూట పదహారు రూపాయలను ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు ఈ కార్యక్రమంలో బీ అర్ యస్ రాష్ట్ర నాయకులు ఏడ్పుల గోవింద్, పోగిళ్ల మాజీ సర్పంచ్ రవి, మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# కన్నుల పండుగగా శ్రీ శ్రీ ఆంజనేయస్వామి,శిరిడి సాయి అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం

**బాలగౌని ఈశ్వరమ్మ లింగమయ్య దంపతుల జ్ఞాపకార్థం బాల గౌని బాలరాజు గౌడ్, బాలగౌని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఏప్రిల్.17) జనసముద్రం న్యూస్ మేడ్చల్ నియోజకవర్గం పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలోని శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి శిరిడి సాయి అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద ఆలయ కమిటీ,గ్రామస్తుల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండుగ నిర్వహించారు పుణ్య దంపతుల కళ్యాణ మహొత్సవాన్ని వీక్షించడానికి వచ్చిన గ్రామస్తులకు భక్తులకు బాలగౌని ఈశ్వరమ్మ లింగమయ్య దంపతుల జ్ఞాపకార్థం బాలగౌని బాలరాజ్ గౌడ్ తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ అండ్ ఆలయ వ్యవస్థాపక చైర్మన్,పోచారం మున్సిపాలిటీ పదో వార్డ్ కౌన్సిలర్ బాలగౌని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా పోచారం మున్సిపల్ పదో వార్డ్ కౌన్సిలర్ బాలగౌని వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ సీతారామ చంద్రులు పుణ్య దంపతులు ఆదర్శ దంపతులని ఆ రాముడి పాలన అందరికీ ఆదర్శనీయమని అన్నారు రాష్ట్రంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఎలాంటి కరువు కాటకాలు తాండవించకుండా ప్రజలు సుఖంగా సంతోషంగా జీవించాలని ఆ భగవంతుని కోరుకున్నానని శ్రీరామచంద్ర కళ్యాణ మహొత్సవములో మా తల్లిదండ్రుల పేరిట అన్నదానం నిర్వహించడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమానికి మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్



రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,టీం రేవంత్ రెడ్డి రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ రెడ్డి,బాలగౌని సుమన్ గౌడ్, బాలగౌని శ్రీనివాస్ గౌడ్,బాలగౌని శంకర్ గౌడ్,బాలగౌని పెద్ద శంకర్ గౌడ్, ఐలి వెంకన్న గౌడ్, ఎలికంటి విజయకుమార్ గౌడ్,సింగిరెడ్డి బాల్ రెడ్డి ఈ కళ్యాణ మహొత్సవానికి 5 వేల నుండి 6000 వేల వరకు గ్రామస్తులు భక్తులు,మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీ పార్టీ ని వీడి వైసీపీ పార్టీలోకి చేరికలు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 17, పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం ,మాచర్ల . పట్టణంలోని 2వ వార్డు మరియు సుద్ధగుంతల కాలనీకి చెందిన 12 కుటుంబాల వారు టిడిపి పార్టీనీ వీడి వైసీపీలోకి చేరారు . వారికి ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వైసీపీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ మరియు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు .

# శ్రీరామనవమి వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

**శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మాదాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్, కాలనీ లో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహొత్సవ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, శేరిలింగంపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మారబోయిన రాజు యాదవ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేకపూజలు చేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ**

శేరిలింగంపల్లి మాదాపూర్ ఏప్రిల్ 17 జనసముద్రం న్యూస్ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శ్రీరామ నవమి పర్వదినం న ప్రజలు అందరూసుఖశాంతులతో గడపాలని ఆకాంక్షించారు.అదేవిధంగా శ్రీరామ నవమి, సీతా రామ కళ్యాణం వివాహము ఎలా జరగాలో నేర్పి చూపించిన అవతారము శ్రీ రామ అవతారము. రామచంద్రమూర్తి అవతార పరిసమాప్తి జరిగి ఉండవచ్చు. రామనామ వైభవము మాత్రము అలా ఉండిపోయింది. వశిష్ఠుడు ఇచ్చిన రామనామము ఎంతగొప్పది అంటే ర అన్న అక్షరము అష్టాక్షరీ మహా మంత్రములోని ప్రధానమైన బీజాక్షరము. మ కారము పంచాక్షరీ మహా మంత్రములో ఉన్న ప్రధానమైన బీజాక్షరము. రామ అన్నప్పుడు అగ్ని బీజము అమృత బీజము అనుసంధానము ఎవరు రామ నామమును చదువుతుంటే ర అనడమువలన అగ్నిచేత పాపములు కాలిపోతాయి. మ అన్నప్పుడు నోరు మూసుకుని మళ్ళీ పాపములు లోపలకు వెళ్ళే అవకాశము ఉండదు. రాముని ఉద్దేశించి అనకపోయినా శ్రీరామ అన్నా రామ అన్న నామమునకు అంత శక్తి ఉన్నది. ఎంత కాలము రామనామము చెప్పబడుతుందో రామాయణము ఎంత కాలము



చదవబడుతుందో ఎంతకాలము రామచంద్రమూర్తిని మనము అనువర్తిస్తామో రాముడిని ఆదర్శముగా తీసుకుని బతుకుతామో అంతకాలము శ్రీరామ రాజ్యము విలసిల్లుతుంది. లోకము సుభిక్షముగా ఉంటుంది. రామచంద్రమూర్తి జీవితమును చెప్పుకుంటే చాలు. అందరికీ రామ భక్తి కలుగుగాక స్వామి మన చేత రామనామము పలికించుగాక రామును యొక్క బలము పెరుగుగాక. అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి, తెలుగు ప్రజలందరికి శ్రీ రామ నవమి పర్వదిన శుభాకాంక్షలు తెలియచేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మరబోయిన రాజు యాదవ్, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాంబశివరావు, బృందరావు, సాంబయ్య, అక్కరావు, రూబీన్ , రాములు యాదవ్, సత్యం, మల్లేష్ గౌడ్, మల్లేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరామ నవమి సందర్భంగా పీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.17,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయంలో శ్రీ సీతారాముల కల్యాణ మహొత్సవ కార్యక్రమం భక్తజన సంద్రంలో కన్నుల పండువగా నిర్వహించడం జరిగింది,సీతారాముల కళ్యాణం అనంతరం పీఆర్ ఫౌండేషన్ చైర్మన్ పీవీ శ్యామ్ సుందర్ రావు సౌజన్యంతో వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం పీఆర్ ఫౌండేషన్ సభ్యులు పడాల నరసింహ రావుచే ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు పొట్ట నవీన్ కుమార్,దేవరుప్పల పృధ్వీ రాజ్, దేవరుప్పల శ్రీధర్,వేంపటి సుదర్శన్,గోరుకంటి శివకుమార్,పొట్ట భాస్కర్ పాల్గొన్నారు.

# నందివాడ మండలంలో టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము పర్యటనలు - బండివాని గూడెం, గోపాలపురం, గొంగళ్ళమూడి గ్రామాల్లో బ్రహ్మరథం పడుతూ రాముకు అపూర్వ స్వాగతం పలికిన ప్రజానీకం



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఏప్రిల్.17. మాజీ మంత్రి పిన్నమనెని వెంకటేశ్వరరావు,మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు తదితర పార్టీ శ్రేణులతో కలిసి గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించిన రాము. గ్రామ గ్రామాన గజ మాలలతో రాముకు ఘన స్వాగతం పలికిన టిడిపి నాయకులు, ప్రజానికంఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగితెలుసుకుంటూ, చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించిన రాము. పర్యటనలో భాగంగా గ్రామాల్లోని దేవాలయాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించి, క్రైస్తవ చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న రాము.అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించిన రాము. రాము – కూటమి పార్టీల నేతలను తమ ఇళ్ళలోకి ఆహ్వానిస్తూ వివిధ రూపాల్లో సత్కరిస్తూ, ఆత్మీయ ఆతిథ్యం ఇస్తున్న గ్రామ పెద్దలు, అభిమానులు.మహిళా సోదరీమణుల హారతులు, అవ్వ తాతలు ఆప్యాయతలు, అన్నదమ్ముల జేజేల నడుమ, కోలాహలంగా సాగిన రాము ప్రచారం పల్లె పల్లెలో బ్రహ్మరథం, అడుగడుగునా నీరాజనాలు, పూల వర్షంతో వేనిగండ్ల రాముకు పల్లె ప్రజల ఘన స్వాగతం. టపాసులు కాలుస్తూ జై చంద్రబాబు, జై జై రాము అంటూ నినాదాలు చేస్తూ సందడి చేస్తున్న యువత. వెనిగండ్ల రాము పాయింట్స్ తెదేపా అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాల అమలుతో పాటు అభివృద్ధి చేసి చూపిస్తుందన్నారు. గుడివాడలో అభివృద్ధిని పూర్తిగా గంగలో కలిపేశారు. రహదారులు అధ్వానంగా తయారై ప్రమాదాల్లో అమాయక ప్రజలు మృత్యువాతపడుతున్నా పాలకులు స్పందించడం లేదన్నారు. ఏ వార్డుకు వెళ్లిన, ఏ గ్రామానికి వెళ్లిన టిడిపి హయంలో నిర్మించిన రోడ్లు, జరిగిన అభివృద్దే నేటికీ దర్శనమిస్తుంది. ఐదేళ్లపాటు పేకాటలు, కాసినోలు, మట్టి దోపిడి, రియల్ ఎస్టేట్ మాఫియాలతో దోచుకోవడం దాచుకోవడం తప్ప – ప్రజల కోసం చేసింది ఏం లేదు. పర్యటనల్లో ప్రజల కష్టాలు చూస్తుంటే గుండె తరుక్కుపోతుంది. మన భవిష్యత్తుని మనమే నిర్ణయించుకోవాలి, మన అభివృద్ధిని మనమే సాధించుకోవాలంటే, ప్రజలందరూ చంద్రబాబుకు మద్దతుగా నిలవాలి. ఎన్నికల అనంతరం కూడా ప్రజలతో మమేకమవుతూ, ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసే బాధ్యత నాది. ప్రజలందరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా నన్ను, గ్లాస్ గుర్తుకు ఓటు వేసి ఎంపీగా వల్లభనేని బాలశౌరి ను గెలిపించాలని శిరస్సు వంచి ప్రార్థిస్తున్నా. రాము పర్యటనలో గొంగళ్ళమూడి టిడిపి నాయకుల కృష్ణయ్య అడుసుమిల్లి,తిరుమల శెట్టి సుబ్రహ్మణ్యేశ్వర రావు,యలమంచిలి శ్రీనివాసరావు,



తిరుమలరెడ్డి,వల్లూరి మురళి,పిన్నమనేని వేణుగోపాలరావు,పిన్నమనేని పున్నయ్య చౌదరి, గంటా సాంబశివరావు, యలమంచిలి వెంకటరత్నం, వెలగా రాధాకృష్ణ,పోగంటి సత్య నారాయణ, అన్నపరెడ్డి తిరుమలరెడ్డి,యలమంచిలి సుష్మ,వల్లూరి హరి,చాగంటి సుబ్బారెడ్డి, నేరుసు కాశయ్య, రుద్రపాక పంచాయతీ నాయకులు టిడిపి నాయకులు పాలడుగు నాన్నారావు, పాలడుగు ధర్మపాల్,మేక రాయుడు, పొట్లూరు శేషగిరిరావు,జాస్తి సాంబశివరావు, జంగం రాజు,పొలిమెట్ల జాన్ అంబేద్కర్,జాస్తి సూరిబాబు,వంగేవరపు స్వామి,.శివరాజు,కాగిత వెంకటేశ్వరరావు,జంగం పండు,పోలిమెట్ల విజయ్,గంప కొండయ్య,దోడల రామాంజలి, ఇంటి జోసఫ్,గుర్రం ఇస్సాకు,చేబోయిన సత్యనారాయణ, చింతా రంగారావు,కూటికుప్పల వెంకటేశ్వరరావు,ఎండ ఆదినారాయణ,పైడి పారయ్య,కోన రేవంత్ కుమార్,చేబోయిన మాధవరావు సింధియా,మూల నాగేశ్వరరావు, మండల టిడిపి నాయకులు చాత్ర గడ్డ రవి, కలపాల భద్రం,ఆర్కే పూడి రామశాస్త్రి,ఉప్పల వెంకటేశ్వరరావు, తిరుమలరెడ్డి,సింగరాల రాధాకృష్ణ,కొడాలి రామరాజు,అట్లూరి స్వరూప్,కైలా సుబ్బారావు, అందుగుల్ల యేసువాదం,పిల్ల సాల్మన్, తోట నాగరాజు,వల్లూరి మురళి,సింగవరపు ప్రభాకర్, రామ అంజనేయులు ,సింగవరపు బాబురావు, నానుపాతుని పెద్దిరాజు,మజ్జడ వాసు, రాజమహేంద్రవరపు నాగరాజు ,బొమ్మనపోయిన వెంకటేశ్వరరావు,. జనసేన పార్టీ నాయకులు కొదమల గంగాధర్,తారక రామారావు,రిమ్ రామ్.గుడివాడ నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు, తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ,టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



# గ్రామమంతా శ్రీరామ నామమయం

జనసముద్రం న్యూస్:బిక్కవోలు:ఏప్రిల్:17తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణం కనుల పండగ నిర్వహించారు గ్రామంలో గల కాలువవీధి, చెరువువీధి,నడివీధి, వెలమపేట, గొల్లపేట, నంది రామాలయం ,శెట్టిబలిజల , సేనాపతుల, సినిమా హాల్ కాలనీ,నెయ్యిలీల రామాలయాల వద్ద తెల్లవారుజాము నుండే శ్రీరామనవమి సందడి మొదలయ్యింది ఆయా దేవాలయాల సాంప్రదాయాల ప్రకారం సీతారాముల కళ్యాణం ఘనంగా జరిపించారు గ్రామంలోని రామాలయాల వద్ద పీటల మీద కూర్చుని కళ్యాణం జరిపించుకోవడం కోసం భక్తులు చాలామంది ఉంటారు దీనికి అనుగుణంగాకాలువవీధి,చెరువు వీధి రామాలయ వద్ద రాబోవు 5సంవత్సరాలకు వరకు ముందుగానే దరఖాస్తు చేసుకుని ఆ క్రమం ప్రకారం సంవత్సరానికి ఒక దంపతులు కళ్యాణం జరిపించుకునే అవకాశం కల్పిస్తారు,నడివీధి రామాలయం వద్ద కూడా కళ్యాణం చేయించుకునే భక్తులు ఎక్కువ మంది ఉండడంతో సంవత్సరానికి ఇద్దరి దంపతులకు కళ్యాణం చేయించుకునే అవకాశం కల్పిస్తారు. ఉదయం చలివిడి పానకాలు తో మొదలైన ఈ కార్యక్రమం కోలాటనృత్యాలు, కనులు మిరమిట్లుగోలుపే బాణాసంచా కాల్పులు, సన్నాయి వాయిద్యాలు, భారీ సంఖ్యలో విచ్చేసిన భక్తుల నడుమ రథంపై సీతారాములు గ్రామ పురవీధుల్లో విహారం అనంతరం కనుల పండగగా కోదండ రాముని కళ్యాణం జరిపించడం గ్రామం అంతట కొత్త శోభ తెచ్చింది. అనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ఆదిలక్ష్మి దంపతులు, తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎంపీపీ జ్యోతిర్మయి సత్తిబాబు, ప్రముఖ పారిశ్రామికవేత్త కర్రి వెంకట ముకుంద రెడ్డి, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ నల్లమిల్లి వెంకటరెడ్డి, గ్రామ పెద్దలు, వివిధ గ్రామాల ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు గ్రామంలో రామాలయాలన్నిటిని దర్శించుకున్నారు

## చలివేంద్రంను ప్రారంభించిన ఎస్ఐ ఉపేంద్రా చారి

చొప్పదండి(జనసముద్రం న్యూస్): కరీంనగర్ జిల్లా వొపా సూచన మేరకు చొప్పదండి నియోజకవర్గ ఓపా ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో చొప్పదండి ఎస్ఐ ఉపేంద్రా చారి చేతుల మీదుగా చలివేంద్రంను ప్రారంభం చేశారు. అనంతరం అద్యక్షులు పెద్దపల్లి లక్ష్మణా చారి వొపా డైరీ ని ఎస్ఐ ఉపేంద్ర చారి కు అందజేశారు. ఈ చలివేంద్రం ఏర్పాటుకు జిల్లా వోపా అధ్యక్షులు కట్ట విష్ణువర్ధన్ రూ.10000 (పదివేల రూపాయలు) చొప్పదండి స్వర్ణకార సంఘ అధ్యక్షులు రామానుజాచారి రు.1116 చిలుకునూరి మహేష్ రు. 500విరాళంగా అందజేశారు. ఇందుకు వోపా చొప్పదండి నియోజకవర్గం అధ్యక్షులు పెద్దపల్లి లక్ష్మణా చారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారు గాలిపల్లి బ్రహ్మానందం, గౌరవ అధ్యక్షులు సామనపల్లి శంకర్ స్వామి, ప్రధాన కార్యదర్శి తిప్పర్తి శ్రీనివాస్, ఆర్థిక కార్యదర్శి గోవులకొండ



శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చిలుకునూరి మహేష్, పులిచర్ల ఆది శేషు, ఆర్గనైజింగ్ సెక్రటరీ గోవులకొండ అనిల్, సభ్యులు వడ్లూరి బ్రహ్మం, చిలుకునూరి రాజయ్య, పాత్రికేయులు శ్రీనివాస్, సంపత్, గుణ శేఖర్, సతీష్, తదితరులు పాల్గొన్నారు

## కన్నుల పండుగగా రాములోరి కళ్యాణ మహోత్సవం





జనసముద్రం న్యూస్, ప్రతినిధి,ఏప్రిల్ 17: భీమునిమల్లారెడ్డిపేటగ్రామంలోని శ్రీ వీరాంజనేయ స్వామి, దేవస్థానంలో సీతారాముల. కల్యాణ మహోత్సవం,చాలా ఘనంగా. నిర్వహించుకోవడం, జరిగింది ఆలయ కమిటీ, అభివృద్ధి కమిటీ.ఆధ్వర్యంలో గ్రామ పెద్దల.సమక్షంలో, చాలా ఘనంగా.నిర్వహించడం జరిగింది,అధిక.సంఖ్యలో భక్తులు,ఈ సీతారాముల కళ్యాణి, వీక్షించి.వారి జన్మను, సార్థకం.చేసుకున్నారు,

వీరాంజనేయ హనుమాన్. దీక్ష తీసుకున్న సాములు, రాజన్న సిరిసిల్ల జిల్లా,చుట్టుపక్కల. మండలాల. హనుమాన్ మాల ,స్వాములు.అధిక సంఖ్యలో, పాల్గొనడం జరిగింది,శ్రీరామనవమి,ఉత్సవాలు,ఘనంగా.నిర్వహించుకోవడం, జరిగింది. పురోహితుల సమక్షంలో విలేజ్ ప్రజలు, సీతారాముల. ఆశీర్వాదాలు, అందుకోవడం జరిగింది,

## యువత సాయికిరణ్ ను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి:ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి(జనసముద్రం న్యూస్): యూపీఎస్సీ ఫలితాల్లో కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెలిచాల గ్రామానికి చెందిన నందాల సాయికిరణ్ జాతీయస్థాయిలో 27వ ర్యాంకు సాధించడం హర్షనీయం అని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. వెలిచాలలోసాయికిరణ్ ఇంటికి వెళ్లి శాలువాతో సన్మానించి అభినందించిన ఎమ్మెల్యే సత్యం. సాయికిరణ్ లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని యువత కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి.

సివిల్స్ జాతీయస్థాయిలో 27వ ర్యాంకు సాధించి ప్రతిభకు పేదరికం అనేది అడ్డు కాదని కష్టపడి చదివితే ఎంతటి ఉన్నతస్థాయికైనా ఎదగవచ్చని సాయికిరణ్ నిరూపించాడు. ఈ కార్యక్రమంలో రామడుగు ఎంపీపీ జవ్వాజి హరీష్



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మరవేణి తిరుపతి వీర్ల నర్సింగరావు కోల రమేష్, బండపల్లి యాదగిరి కాడే శంకర్‌సుదీర్ పంజాల శ్రీనివాస్ కృష్ణ మారుతి, తదితరులు పాల్గొన్నారు.

## రాఘవాపురం గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి దంపతులు



యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.17,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామ కల్యాణంలో పాల్గొన్న మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కసిరెడ్డి నారాయణ రెడ్డి దంపతులు.రాఘవాపురం గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించిన శ్రీ సీత రాముల కల్యాణం సంబందించిన పంచలోహ విగ్రహాలను మరియు బంగారం పుస్తె మెట్టలను సమర్పించి కల్యాణంలో కుటుంబ సమేతంగా పాల్గొన్నారు . ఆ తర్వాత గ్రామానికి విగ్రహాలను బహుకరించిన కసిరెడ్డి ఇందిరా నారాయణ రెడ్డి గార్లను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆ తర్వాత పొట్టోల నవనీత శ్యామ్ గౌడ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేసారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,బండారి ఆగమయ్య గౌడ్,ఎంపీటీసీ గుంటిమిది అండాలు అశోక్,మాజీ సర్పంచ్ రక్తని స్వప్న కృష్ణ,అంబటి మంగమ్మ చంద్రయ్య,సిద్దగోని శ్రీకాంత్ గౌడ్,బండారి వెంకటస్వామి,పొట్టోల అశోక్ గౌడ్,రక్తని కుమార్,మల్లేష్,తోరపునురి రవి,అంబటి నగేష్,సిద్దగోని యాదగిరి,శవగొని రంగయ్య గౌడ్,అంబటి కిషన్ , పాములపర్తితేజ,తిరుపల్లి ఎల్లయ్య,సిల్వేరు రమేష్,నాలపట్ల అజయ్,కుమార్,రాజు పాల్గొన్నారు.

## జే ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్తులకు వితరణ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సారపాక ఏప్రిల్ 17 (జనసముద్రం న్యూస్) జెఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దక్షిణ అయోధ్య భద్రాచలంలో జరుగుతున్న శ్రీ సీతారాముల వారి కళ్యాణానికి విచ్చేయుచున్న భక్తులు,మన బంధుమిత్రులకు భద్రాచలం ముఖద్వారం సారపాక ఆర్చి వద్ద ఏర్పాటు చేయబడిన పానకం, మజ్జిగ, మంచినీరు , పులిహోర పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా సాయిరాం మరియు వారి మిత్రులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాకు ఇలా చేయడం చాలా సంతోషంగా ఉందని,ఇంకా ముందు ముందు మరెన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తామని తెలియజేశారు.ఇప్పటివరకు మా ఫౌండేషన్ ద్వారా చాలా సామాజిక కార్యక్రమాలు చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు జమ్మి సాయిరాం, గామలపాటి గోపి, బండారి జస్వంత్, వల్లెపు రోహిత్, గవ్వల విశాల్ ,పీట్ల సతీష్,




జక్కుల సందీప్, మామిడాల సాయి వెంకటరామ్, తేజ వత్ ప్రేమ్ కుమార్, ముత్యాల జై చరణ్, అక్షిత్, విధాత,పూర్ణ, మహంకాళి రామారావు, గోవిందు వెంకటేశ్వర్లు , నితిన్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## మహేశ్వరంలో శ్రీరామ నవమి వేడుకలో పాల్గొన్న ప్రముఖులు సబితారెడ్డి, అనితారెడ్డి, సునీత రెడ్డి

జనసముద్రం న్యూస్, మహేశ్వరం ప్రతినిధి (ఏప్రిల్ 17) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో పాటు తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని గ్రామాలు, వార్డుల్లో హిందువుల ఆరాధ్య దైవం శ్రీ సీతా రామచంద్ర స్వామి కళాణోత్సవాలు, శ్రీరామ నవమి వేడుకలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. తుక్కుగూడ హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో జరిగిన వేడుకల్లో రాష్ట్ర మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఘట్టుపల్లి హనుమూర్ దేవాలయ ప్రాంగణంలో జరిగి శ్రీరాముల వారి కళ్యాణంలో రంగారెడ్డి జెడ్పీ చైర్పర్సన్ తీగల అనితారెడ్డి ,మహేశ్వరం డి.సి.పి. సునీత రెడ్డి పాల్గొని శ్రీరాముని ఆశీర్వాదం పొందారు. తుక్కుగూడ అయప్ప దేవాలయ ప్రాంగణంలో గత 30 ఎళ్లగా ఆనవాయి తీగా వస్తున్న శ్రీరాముల వారి వేడుకలో



మాజీ ఎ.పి.పి. శ్రీనివాస్ గౌడ్ దంపతులు పాల్గొన్నారు . మహేశ్వరం చారిత్రక అక్కన్న మాదన్న గడికోటలోని శ్రీరాముల వారి కళ్యాణ మండపంలో కళ్యాణ వేడుకలు కనుల పండువుగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రముఖులు, వివిధ సారుల నాయకులు అన్ని వర్గాలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



తుమ్మలూర్, మొహబత్‌నగర్, నాగారం,అమీర్ పెట్,పెండ్యాల్, కల్వకోల్, నాగిరెడ్డిపల్లి తదితర గ్రామంలో శ్రీరామ నవమి కల్యాణోత్సవాలు వైభవంగా జరిగాయి. అన్నీ గ్రామాలు బస్తీల్లో అధికసంఖ్యలో పాల్గొన భక్తులు,నిర్వాహకులు అన్న దాన కార్యక్రమం నిర్వహించారు.

## మండలంలోని పలు గ్రామాలలో సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

ఎల్కతుర్తి ఏప్రిల్ 17 జన సముద్రం న్యూస్ ఎల్కతుర్తి మండలంలోని పలు గ్రామాల్లో శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవలలో పాల్గొన్న రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి ప్రభాకర్ అంగరంగవైభోగంగాశ్రీసీతారాముల కళ్యాణోత్సవం అశేషమైన భక్తులు గ్రామస్తులతో పలు గ్రామాలలో కనుల పండుగా శ్రీ రాములోరి కళ్యాణ మహోత్సవం వేదమంత్రాలతో సాంప్రదాయంగా కంకణ పూజలు ఆలయాలలో భక్తుల సందడి రుచికరమైన అన్నదానం కార్యక్రమలతో సీతారాముల కళ్యాణోత్సవం శ్రీరామనవమి సందర్భంగా ఎల్కతుర్తి మండలంలో పెంచికలపేట గోపాల్ పూర్ బావుపేట దండేపల్లి గ్రామాల్లో జరిగిన సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చివరిగా సూరారం గ్రామంలోని సింగరాయ విశ్వేశ్వర స్వామి ఆలయంలోని దేవస్థానం చైర్మన్ బచ్చు రాజయ్య బి కోమురయ్య ఆధ్వర్యంలో జరిగిన సీతారామ కళ్యాణ వేడుకల్లో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ సాంప్రదాయ పద్ధతిలో దేవాలయ పూజారి



గణేష్ సిద్ధాంతి వేద పండితులతో జరిగినటువంటి సీతారాముల కళ్యాణోత్సవ పూజ కార్యక్రమం రాష్ట్ర మంత్రి పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సీతారాముల వారి యొక్క దీవెనలు ఆశీర్వాదం అందరిపై ఉండాలని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్ పిసిసి మెంబర్ బొమ్మనపల్లి అశోక్ రెడ్డి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పిట్టల మహేందర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మాజీ మండల అధ్యక్షులు సుకినే సంతాజి సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు ఎల్కతుర్తి మాజీ సర్పంచ్ గొడిశాల యాదగిరి గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ పాక రమేష్ అంబాల స్వామి శనగరపు వెంకటేష్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సుమన్ గౌడ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు హింగె శ్రీకాంత్ యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంబాల శ్రీకాంత్ (బక్కి) సూరారం కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీధర్ రావు చల్లూరి వేణు భాష బోయిన రవి కుర్ర చంద్రప్రకాష్ బెజ్జంకి నగేష్ వేముల రాజు బుగ్గ యాకయ్య కుమారస్వామి కిసాన్ సేల్ మండల అధ్యక్షులు పెండ్యాల తిరుపతి బావు పేట్ మాజీ సర్పంచ్ దాట్ల రాముడు వివిధ గ్రామాల ప్రజలు కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పార్టీ కార్యకర్తలు మంత్రితో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు..

## కాంగ్రెస్ పార్టీలో చేరనున్న గూడూరు గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు,ఓబిసి రాష్ట్ర నాయకులు వనం శ్రీశైలం గౌడ్



యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.17,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి గూడూరు మాజీ సర్పంచ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం బాల్ రెడ్డి నేత్రుత్వంలో గూడూరు గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు,ఓబిసి రాష్ట్ర నాయకులు వనం శ్రీశైలం గౌడ్ ని కాంగ్రెస్ పార్టీలోకీ ఆహ్వానించిన గ్రామ శాఖ అధ్యక్షులు పాలకూరి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి జేరిపోతుల బాలయ్య,ఉపాధ్యక్షులు దొనకొండ శ్రీనివాస్.వనం శ్రీశైలం గౌడ్ పార్టీలో చేరడానికి సుముఖత వ్యక్తం చేసినారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బద్దం వాసుదేవ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బింగి శ్రీనివాస్,నాయకులు జాన సత్యనారాయణ,ముష్కె జైపాల్ రెడ్డి గారు వనం వేంకటేశ్ (కొండల్),తొర్రి కిషన్ గారు, దొనకొండ శ్రీ రాములు,జేరిపోతుల బాల్ నర్సింహ్మా పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి పరామర్శించిన ఆర్.ఎం.పి అసోసియేషన్



ఎల్కతుర్తి ఏప్రిల్ 17 జనసముద్రం న్యూస్ హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని పెంచికలపేట గ్రామానికి చెందిన ఇటీవల మరణించిన ఆర్ఎంపీ డాక్టర్ ఇప్పలపల్లి రవీందర్ పెద్దకర్మ కార్యక్రమం వారి కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి పరామర్శించిన ఎల్కతుర్తి మండల ఆర్ఎంపి అసోసియేషన్ అధ్యక్షులు ఆడెపు శ్రీ వర్ధన్ తోటి మిత్రులు ఆర్థిక సాయం అందించారు ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ దేవుడిచ్చిన అనుగ్రహంతో నిరుపేదలకు సేవ చేయాలనే లక్ష్యంతో మండలంలో ఉండే నిరుపేద కుటుంబాలకు ఉడత భక్తి సాయంగా సేవా కార్యక్రమాలు చేపడతానని సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల ఆర్ఎంపి అసోసియేషన్ అధ్యక్షులు ఆడెపు శ్రీ వర్ధన్, (1)ఉపాధ్యక్షులు సాతూరి ప్రభాకర్ ,(2) ఉపాధ్యక్షులు కెక్కెర్ల సదానందం ,కార్యదర్శి ఎర్ర గొల్ల తిరుపతి, చిర్ర ఉదయ్ చందర్, అడ్డిగట్ల కృష్ణమూర్తి, ఎర్రోళ్ల సదానందం, శ్రీపతి నరేందర్, బి సంతోష్, జి నరేందర్, జి రాజు, బి రమేష్ బాబు, ముష్కె శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు

## నేత్రపర్వంగా శ్రీ రాముల కళ్యాణం

జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 17, పాపన్నపేట మండల పరిధిలోని పలు గ్రామాల్లోని ఆలయాల్లో బుధవారం నాడు శ్రీ సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది యా గ్రామాల ప్రజలు ఆలయాలకు వెళ్లి సీతారాముల కల్యాణాన్ని తిలకించారు పూజలు చేసిమొక్కులు తీర్చుకున్నారు ఆయా



ఆలయాల్లో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పలు ప్రజాప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డి సభాస్థలిని పరిశీలించిన మహబూబాబాద్ పార్లమెంట్ ఇంఛార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 17 పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ఈనెల 19న మహబూబాబాద్ పట్టణంలో జరగనున్న భారీ బహిరంగ సభకు హాజరుకానున్నారు.ఈ క్రమంలో సీఎం పాల్గొనే సభాస్థలిని మంగళవారం నాడు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలసి మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ ,ఎమ్మెల్యేలు డాక్టర్ మురళి నాయక్ ,ఎంఎల్ఏ దొంతి మాధవ రెడ్డి ,తెల్లం వెంకట్రావు ,మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నరెడ్డి భరత్ చందర్ రెడ్డి ఇతర నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ క్రమంలో సభా ప్రాంగణంతో పాటు హెలిప్యాడ్,పార్కింగ్ స్థలాలను పరిశీలించారు.నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నాయకులతో కలసి చర్చించారు.ఈ కార్యక్రమంలోజిల్లానాయకులు,ఆయామండలాలప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు ఉన్నారు.

## నాగ్సన్ పల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 17, (పాపన్నపేట ) పాపన్నపేట మండల పరిధిలోనినాగ్సన్ పల్లి గ్రామంలో కొత్తపల్లి సొసైటీ ఆధ్వర్యంలో యాసంగి వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు రైతులు మాట్లాడుతూ దళారుల చేతిలో మోసపోమని ప్రభుత్వం నిర్ణయించిన దొరకే వరి ధాన్యాన్ని అమ్ముకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలోగ్రామ పెద్దలు,గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరు శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామి అనుగ్రహం పొందాలి

**- దైవ చింతనతో మానసిక ప్రశాంతత**
**- బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

జనసముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్:17 ప్రతి ఒక్కరు శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామి అనుగ్రహం పొందాలని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం దేవరకొండ మండలం జేత్య తండాలో అభయ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రారంభోత్సవం, ధ్వజ స్థభం ప్రతిష్ఠ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..
.దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో గత కేసీఆర్ పాలన ఆలయాలకు మహర్దశ వచ్చింది అని ఆయన





అన్నారు.సనాతన హిందూ ధర్మరక్ష పరిరక్షణ కోసం కేసీఆర్ విశేష కృషి చేశారని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి కోసం, పునర్నిర్మాణం కోసం బీఆర్ఎస్ సర్కారు కృషి చేసిందన్నారు.ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత కేసిఆర్ పాలనలో ఆలయాలకు పునర్వైభవం వచ్చిందన్నారు.రాష్ట్రంలోని దేవాలయాలు సీఎం కేసీఆర్కృషితోఎంతోఅభివృద్ధి చెందయని తెలిపారు.

యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయపున: నిర్మాణంచరిత్రలోనిలిచిపోతుందన్నారు.
అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ని సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రమావత్ నర్సింహ, మాజి సర్పంచ్ సత్తయ్య, పల్లెం శ్రీను,బాల్ సింగ్, రూపాబాయి, బొడ్డుపల్లి కృష్ణ,ఎలోజి, శంకర్, లోకి, శ్రీను, బిచ్య,కిషన్, రాము తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ స్వీకరణకు సర్వం సిద్ధం. జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ

**- ప్రజాస్వామ్య పండగ (సార్వత్రిక ఎన్నికలు)కు సర్వం సిద్ధం**
**- నేటి నుండి నామినేషన్ల స్వీకరణ**
**- జిల్లాలో 16. 34 లక్షల మంది ఓటర్లు - 1744 పోలింగ్ స్టేషన్లు**
**- ఇంతవరకు 13.17 కోట్ల రూపాయల విలువైన నగదు,మద్యం, ఇతరాలు స్వాధీనం, సీజ్**
**- జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్**




జనసముద్రం న్యూస్
ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 17
ఏలూరు, ఏప్రిల్, 17 : ప్రజాస్వామ్య పండగ (సార్వత్రిక ఎన్నికలు) లో భాగంగా ఈనెల 18వ తేదీ నుండి నామినేషన్ స్వీకరణకు సర్వం సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు. ఎన్నికల ఏర్పాట్లు నామినేషన్ల స్వీకరణ ఏర్పాట్లను స్థానిక కలెక్టరేట్ లో జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి, జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, డిఆర్ఓ డి. పుష్పమణి లతో కలిసి పాత్రికేయుల సమావేశంలో తెలియజేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఈనెల 18వ తేదీన గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని, అదే రోజు నుండి నామినేషన్ల స్వీకరణ జరుగుతుందన్నారు. ఈనెల 18వ తేదీ నుండి 25వ తేదీ వరకు కార్యాలయ పనిదినాలలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు జిల్లాలోని ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు స్వీకరిస్తారన్నారు. 26వ తేదీన నామినేషన్లను పరిశీలించడం జరుగుతుందని, నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ ఏప్రిల్, 29వ తేదీ అని, అదే రోజు నామినేషన్ల తుది జాబితా వెలువరించడం జరుగుతుందన్నారు. మే, 13వ తేదీన పోలింగ్ జరుగుతుందని, జూన్, 4వ తేదీ ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. జిల్లాలో 16. 34 లక్షల మంది ఓటర్లు ఉన్నారని, పోలింగ్ నిమిత్తం 1744 పోలింగ్ స్టేషన్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ స్టేషన్ లలో ప్రాధమిక కనీస సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ఓటర్ల జాబితాకు సంబంధించి ఈనెల15వతేదీవరకుఅందినఫారం6 దరఖాస్తులను నిర్దేశించిన సమయంలో పరిష్కరిస్తామన్నారు. ఫారం -7 , 8 దరఖాస్తు చేయడం నిలిపివేయడం జరిగిందన్నారు. ఫోటో ఓటరు గుర్తింపు కార్డులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈవిఎం లు తనిఖీ పూర్తి చేశామని, ఏ పోలింగ్ స్టేషన్ కు ఏ ఈవిఎం లు పంపాలన్నది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి, సంబంధిత నియోజకవర్గాల స్ట్రాంగ్ రూమ్ లకు ఈవీఎం లను పంపించామన్నారు. వాటిని సీఆర్పీఎఫ్, సి ఐ ఎస్ ఎఫ్ సిబ్బందితో భద్రత కల్పిస్తున్నామన్నారు. నామినేషన్ దాఖలు విధానంపై రాజకీయ పార్టీకి ఒక్కరు చొప్పున శిక్షణ అందించడం జరిగిందన్నారు. మైక్రో అబ్సర్వర్లు, ఎక్సపెండిచారు అబ్సర్వర్లు, ఇతర ఎన్నికల సిబ్బంది కి శిక్షణ అందించడం జరిగిందన్నారు. నామినేషన్ల దాఖలుకు రిటర్నింగ్ అధికారివద్దకు అభ్యర్థితో పాటు మరో 4గురు వ్యక్తులకు అనుమతిస్తారని, మరియు నామినేషన్ల దాఖలు సమయంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయం పరిధిలో 100 మీటర్ల లోపులో అభ్యర్థికిచెందిన3వాహనాలనుమాత్రమేఅనుమతించడంజరుగుతుందన్నారు.

నామినేషన్ల స్వీకరణకు సంబంధించి పార్లమెంట్ మరియు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.అభ్యర్థులు గరిష్టంగా4సెట్లనామినేషన్ దాఖలు చేయవచ్చన్నారు. దరఖాస్తుతో పాటు ప్రతిపాదన చేసే వారియొక్క ఓటరు జాబితాలోని వారియొక్క పేరు, వ .నెంబర్ తో కూడిన సర్టిఫైడ్ కాపీని జతపరచవలసి ఉంటుందన్నారు. పార్లమెంటరీ నియోజకవర్గం కోసం ఫారం-2ఏ, అసెంబ్లీ నియోజకవర్గం కోసం ఫారం-2బి సమర్పించాలన్నారు. పార్లమెంట్ నియోజకవర్గానికి నామినేషన్ దరఖాస్తు కు 25 వేల రూపాయలు, అసెంబ్లీ నియోజకవర్గానికి దరఖాస్తు 10 వేల రూపాయలు డిపాజిట్ గా చెల్లించవలసి ఉంటుందన్నారు. షెడ్యూల్డ్ కులాలు, తెగల వారికి 50 శాతం రాయితీ ఉంటుందన్నారు. ఎన్నికల సందర్భంగా అంతర రాష్ట్ర సరిహద్దుల వద్ద 8 చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విస్తృత తనిఖీల ద్వారా 13. 17 కోట్ల రూపాయల విలువైన నగదు, మద్యం, ఇతర వస్తువులు స్వాధీనం చేసుకుని సీజ్ చేయడం జరిగిందన్నారు. నామినేషన్లు దాఖలుకు చివరి తేదీ అనంతరం పోస్టల్ బ్యాలెట్ పత్రాలు జారీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఓటింగ్ శాతాన్నీ పెంచేందుకు స్వీప్ కార్యక్రమం ద్వారా ఓటు హక్కు వినియోగంపైవిస్తృతంగాప్రచారం నిర్వహిస్తున్నామన్నారు.
ముఖ్యంగా 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటుహక్కు కలిగి ఉండి, ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈవీఎం ద్వారా ఓటుహక్కు వినియోగంపైడెమోప్రదర్శనలునిర్వహిస్తున్నామన్నారు. 85 సంవత్సరాల వయస్సు పైబడిన వృద్దులు, విభిన్న ప్రతిభావంతులు, కదలలేని పరిస్థితిలో ఉన్నవారివద్దకువెళ్లివారుఓటుహక్కువినియోగించుకునేందుకు 'హెూమ్ ఓటింగ్' నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకుగానుప్రత్యేక బృందాన్ని నియమిస్తున్నామని, బృందంలో మైక్రో ఒబ్సెర్వెర్, సర్వేలెన్స్ ఆఫీసర్, పోలింగ్ సిబ్బంది, ఆర్మ్డ్ ఫోర్స్ సిబ్బంది, వీడియో గ్రాఫేర్ లు ఉంటారని, ఓటింగ్ ని పక్కాగా నిర్వహిస్తామన్నారు. జిల్లాలో సుమారు 22 వేలు వరకు ఉండొచ్చన్నారు. వీరిలో 15 వేల వరకు ఉద్యోగులు, 7 వేల వరకు ఎన్నికల విధులకు హాజరయ్యే వారు, అత్యవసర సేవల శాఖలకు సంబంధించి ఎన్నికల విధుల నుండి మినహాయింపు పొందిన సిబ్బంది, పోలీసు సిబ్బంది, హెూమ్ ఓటింగ్ , సంబందించిన వారు ఉన్నారన్నారు. పోలింగ్ రోజున పరిశ్రమలలో పనిచేసే ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నామన్నారు. నామినేషన్ లు వేసే అభ్యర్థులు తమ క్రిమినల్ యాంటిసిడెంట్స్ పై ప్రకటనలు ఇవ్వవలసి ఉంటుందన్నారు. అభ్యర్థి పేరుమీద ఇతరులు రాజకీయ ప్రచార ప్రకటనలు ఇచ్చే సమయంలో సంబంధిత అభ్యర్థి నుండి అనుమతి తీసుకోవలసి ఉంటుందన్నారు. జిల్లాకు కేంద్ర ప్రభుత్వం నియమించిన ముగ్గురు ఎక్సపెండిచారు అబ్సర్వర్లు గురువారం జిల్లాకు చేరుకొని ఛార్జ్ తీసుకుంటారన్నారు. ఐ ఏ ఎస్ స్థాయి అధికారులను మరో ఇద్దరు జనరల్ అబ్సర్వర్లుగా కేంద్ర ప్రభుత్వం నియమించిందని, వారుఈనెల24వతేదీనవిధులకుహాజరవుతారన్నారు.
అభ్యర్థులు ఇంటింటికి ప్రచారాన్ని ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే చేయాలన్నారు. ఎన్నికల ప్రచారానికి ముద్రించే కరపత్రాలు, తదితరాలకు ముందస్తుగా అనుమతి పొందవలసి ఉంటుందని, కరపత్రాలపై ప్రింటింగ్ ప్రెస్‌పేరు,ఫోన్‌నెంబర్,అనుమతిఆర్డర్‌నెంబర్‌తప్పని సరిగాముద్రించాలన్నారు.
జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రచారాలలో వ్యక్తిగత దూషణలు చేయరాదని, తమ ప్రచారానికి రమ్మని, తమకే ఓటు వేయమని ప్రజలను భయభ్రాంతులను చేసే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సున్నితమైన, భయాందోళనకు గురిచేసే వార్తలను ప్రసారం చేసే సమయంలో స్థానిక ఎన్నికలు, పోలీసులు అధికారుల నుండి ధృవీకరించుకును మాత్రమే ప్రసారం చెసాలన్నారు. సోషల్ మీడియాలో వైరల్ అయ్యే విషయాలపై గట్టి నిఘ ఉంచడం జరిగింది అన్నారు. తప్పుడు సమాచారం వ్యాపింప చేయడం మంచిది కాదని, ఎవరైనా అనవసరంగా తప్పుడు సమాచారాన్ని వ్యాపింప చేస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని ఎస్పీ హెచ్చరించారు. .
జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి మాట్లాడుతూ ఎన్నికల ప్రచార కార్యక్రమాలు నిర్వహణకు అనుమతులు తీసుకోవాలని, కార్యక్రమాలనుజ్ పాఠశాలలు, మతపరమైన ప్రదేశాలలో నిర్వహించకూడదన్నారు. అభ్యర్థులు అభ్యర్థి సువిధ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో నామినేషన్లు సమర్పించవచ్చని, ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 3:00 గంటల మధ్య అభ్యర్థి లేదా అతని ప్రపోజర్ లేదా అతని ఏజెంట్ ద్వారా చేతితో డెలివరీ చేయబడిన %=% కోడ్‌తో కూడిన ప్రింట్‌అవుట్ సంతకం చేయబడిన సిరాతో నామినేషన్ ప్రతి సమర్పించాల్సి ఉంటుందన్నారు. అభ్యర్థులు తమ ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారం చేసే రాజకీయ ప్రచార ప్రకటనలకు ఎం సి ఎం సి నుండి ముందస్తు అనుమతి తీసుకోవలసి ఉంటుందన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# జిల్లా వ్యాప్తంగా ఓటరు అవగాహన కార్యక్రమాలు

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 17
జిల్లావ్యాప్తంగా ఓటు హక్కు వినియోగం ఓటు నమోదు ప్రాధాన్యతపై విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు లిజిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.
ఓటు హక్కు, ఓటు వేయడం ఒక సామాజిక బాధ్యత, వంద శాతం ఓటింగ్ తదితర ఓటరు అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నవి. అందులో భాగంగా స్వీప్ నోడల్ అధికారి జినుగు.మరియన్న, ఆధ్వర్యంలో (తేదీ. 17. 04. 2024) బుధవారం నాడు...డోర్నకల్, మహబూబాబాద్ పట్టణంలో..పలు ప్రాంతాలైన మార్కెట్, రైల్వే స్టేషన్లో స్వీప్ లో భాగంగా ఓటర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా త్వరలో అనగా తేదీ. 13. 05. 202 (సోమవారం)నాడు జరిగే పోలింగ్



లో పండుగ వాతావరణం లో ఓటర్లందరూ పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తూ పలు స్వీప్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల శాఖ సాంస్కృతిక సారథులు రవీందర్ గౌడ్, బండ వెంకన్న తో పాటు, వారి బృందం, స్థానిక మహిళా సంఘం సభ్యులు, మున్సిపాలిటీ సిబ్బంది,డి ఆర్ డి ఎ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో తోరణ నిర్మాణం అభినందనీయం

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణ**
**టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య**



తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 17,జనసముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం వెంపటి గ్రామంలో తోరణా నిర్మాణంలో భాగంగా తాను పుట్టి పెరిగిన గ్రామంలో దైవచింతనతో ఆలయ తోరణ నిర్మాణం చేయడం అభినందనీయమని ఆర్యవైశ్య సంఘం నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, తాటికొండ సీతయ్య అన్నారు. మండల పరిధిలోని వెంపటి గ్రామంలో శ్రీ గణేష శ్రీ సీతారామ (పట్టాభిషేక) సతీ సమేత శ్రీ ఉమామహేశ్వర సమేత దేవాలయ తోరణ నిర్మాణం వెంపటి గ్రామ వాస్తవ్యులు తల్లాడ వెంకట నరసయ్య లక్ష్మమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు తల్లాడ నారాయణ ధనలక్ష్మి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆరు లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటుచేసిన తోరణాన్ని బుధవారం ఆర్యవైశ్య సంఘం సభ్యులు గ్రామస్తుల సమక్షంలో తల్లాడ నారాయణ చేతుల మీదుగా శాస్త్రోక్తంగాప్రారంభించారు. ఈకార్యక్రమంలో..ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు తాటికొండ సీతయ్య, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి, అబ్బ గాని సత్యనారాయణ, మూల సుధాకర్ రెడ్డి, సగ్గం నరసయ్య,తునికి సాయిలు, ఈగ దయాకర్,ఈగ నాగన్న, తల్లాడ సురేష్, శ్రీను, శేఖర్, రమేష్, సంజీవరెడ్డి, కటికిరెడ్డి వెంకన్న, కొండ వెంకన్న, రాజయ్య, తో పాటు ఆర్యవైశ్య సంఘం సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అశేషమైన భక్తులు గ్రామస్తులతో కన్నుల పండుగగా రాములోరి కళ్యాణ మహోత్సవం

ఎల్కతుర్తి ఏప్రిల్ 17 జనసముద్రం న్యూస్
ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామంలో శ్రీ పశుపతి నాథ్ స్వామి వారి దేవస్థానం లో శ్రీ రామ నవమి పర్వదినం సందర్భంగా అంగరంగ వైభవంగా ఉదయం 6 గంటల నుండి గణపతి పూజ పుణ్యహవాచనం శ్రీ పాశుపతినాథ స్వామికి పంచామృత రుద్ర అభిషేకం శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించామని ఆలయ అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి ఈ కార్యక్రమము లో ఆలయ కమిటీ అధ్యక్షులు డాక్టర్ గంజీ భావనరుషి, కమిటీ సభ్యులు రామారావు రవీందర్ రావు, రత్నాకర్ రావు, అన్నదానం జరిపించిన వారు మరియూ కల్యాణం జరిపించిన వారు కొండ సుధాకర్ సునీత, మార్క రాజిత సురేష్, భక్తులు శ్రవణ్ రావు కొమురయ్య, అంబాల మహేందర్, అంబాల కరుణాకర్, చిర్ర కొమురయ్య, రత్నాకర్ రావు విజయ్ లక్ష్మన్ రావు భక్తులు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్త ప్రసాదాలు స్వీకరించి అన్నదానం లొ పాల్గోన్నారు.





# శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి(జనసముద్రం న్యూస్): బుదవారం రోజున కన్నుల పండుగగా జరిగిన 'శ్రీరామ నవమి' శ్రీ సీతారామ కళ్యాణోత్సవం సందర్భంగా రామడుగు మండలం వేదిర గ్రామంలో సీతారామ కళ్యాణోత్సవ వేడుకల్లో పాల్గొన్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. చొప్పదండి నియోజక ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

# ఇంట్లో నుండి గెంటేస్తూ నువ్వు ఇల్లు వదిలి వెళ్ళిపో అంటూన్న మరిది



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి న్యూస్ ఏప్రిల్ 17
భర్త చనిపోయిన బాధలో ఉంటే తనకు తెలియకుండా ఇంటి స్థలం రిజిస్ట్రేషన్ చేసుకున్న వైనంతన అన్న సొంత భార్య అని చూడకుండా నానా బూతు మాటలు తిడుతూ ఇంట్లో నుండి గెంటేస్తున్న పరిస్థితి దిక్కు దోచాక ఇబ్బందులకు గురవుతు న్యాయం కోసం పోలీస్ స్టేషన్ వెళ్లి పిటిషన్ మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గుండెను గా గ్రామం లో ఘోరమైన పరిస్థితి నెలకొంది కందిక అనిల్ అనే వ్యక్తి తన సొంత అన్న కరోనా టైం లో మరణించడం జరిగింది.తన వొదిన దిన పరిస్థితిలో ఆమె తన బాధను ఎవరికీ చెప్పుకోవాలో అర్థం కాక ఇబ్బందికి గురి అయ్యింది.తన మర్ది అయినటువంటి అనిల్ తనకు తెలియకుండా భూమిని అంతా తనపైనే రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది.
ఇలా ఎందుకు చేసినావు అని నేను అడగగా నువ్వు ఎవరు అని నన్ను నా నా మాటలు అంట్టు నాకు వచ్చే భూమి మొత్తం నువ్వెందుకు రిజిస్ట్రేషన్ చేసుకుంట్టవ్ నువ్వు ఎవరి ఇంటికి కైన వెళ్ళిపో అంట్టు వెళ్లిపో అని చెప్పి చీదరించుకుంటూ, తన అన్న సొంత భార్యని కూడా కనీసం మానం మర్యాద లేకుండా తన జీవితం నాశనం అయిందని కనీసం జాలి లేకుండా తనకంటూ పెద్దదిక్కుగా నిలవాల్సిన తానే తనను ఇంట్లో నుండి గెట్టిస్తూ చాలా బాధాకరం గ్రామ ప్రజలంతా బాధని వ్యక్తపరుస్తున్నారు.
తాను తన కొంతమంది సలహాల మేరకు గూడూరు పోలీస్ స్టేషన్ కు వెళ్లి తన మర్ది అయిన కందిక అనిల్ పై ఫిర్యాదు చేయడం జరిగింది. తనకు రావలసిన భూమి ఏదైతే ఉందో తక్షణమే తనకు చెందాలని లేని యెడల నాకు న్యాయం జరిగే దాకా పోరాడుతానని పై అధికారులు నాపై దయ ఉంచి నాకు న్యాయం చేయాలని కోరడం జరిగింది.

# శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవంకార్యక్రమంలో పాల్గొన్న

## కుందురు జానారెడ్డి దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్





జనసముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్: 17 కొండమల్లేపల్లిమండల కేంద్రంలో నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, వేద పండితుల ఆశీర్వాదం తీసుకోని, ప్రత్యేక పూజలు నిర్వహించిన కుందురు జానారెడ్డి ,దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అనంతరం స్వామి వారి దీవేనలు దేవరకొండ ప్రజలపై ఉండాలని ఎమ్మెల్యే కోరారు.

ఈ కార్యక్రమంలో ఆల్లంపల్లి నర్సింహా, టి పి సి సి సభ్యులు డా.దూదిపాల వేణుధర్ రెడ్డి, జాల నరసింహ రెడ్డి,పార్లమెంట్ సభ్యులు సిరాజ్ ఖాన్, ఎమ్ పి పి రేఖ శ్రీధర్ రెడ్డి , జాను యాదవ్, వద్య దేవేందర్ నాయక్ , పున్న వెంకటేష్ ,యూగేందర్ రెడ్డి,కుంభం శ్రీనివాస్ ,ఉట్కూరి వేమన్ రెడ్డి,సిరాందాసు కృష్ణయ్య, బిక్కు నాయక్,బోడిగే శంకర్ గౌడ్, మాజీ ఎం పి టి సి లు, సర్పంచ్ లు ,వార్డు నంబర్ లు ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, ఎన్ ఎస్ యు ఐ నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి పార్లమెంట్లో మహిళా ఓటర్లే అధికం

యాదాద్రి భువనగిరి జిల్లా

ఏప్రిల్.17,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హనుమంతు మాట్లాడుతూ జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్లో అత్యధిక మహిళా ఓటర్లు ఉన్నారని ఆయన తెలిపారు. ఎన్నికలుప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బెన్ షాలోమ్,గంగాధర్ పాల్గొన్నారు.



# వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి భారీ చేరికలు

## పార్టీలో చేరే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా: జూలకంటి బ్రహ్మారెడ్డి





జనసముద్రన్యూస్, ఏప్రిల్ 17,పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం , మాచర్ల , వెల్దుర్తి .

మాచర్ల నియోజకవర్గ ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానంద రెడ్డి సమక్షంలో సుమారు 60 కుటుంబాలు వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి . వెల్దుర్తి మండలం గంగలకుంట గ్రామానికి చెందిన 20 బీసీ కుటుంబాలు, దేశవరం క్యాంప్ తండాకు చెందిన 15 ఎస్టీ కుటుంబాలు, 5 ఎస్సీ కుటుంబాలు, మండల కేంద్రమైన వెల్దుర్తిలో ఐదు కుటుంబాల వారు , మాచర్ల పట్టణంలోని 27 , 28 వార్డులకు చెందిన పది ముస్లిం కుటుంబాల వారు వైసిపి పార్టీని వీడి బ్రహ్మారెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు . వీరికి బ్రహ్మారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు . ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

# శ్రీ కోదండరాముని కళ్యాణం చేరువువీధి లో.





జనసముద్రం న్యూస్:బిక్కవోలు,ఏప్రిల్:17

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో చేరువువీధి శ్రీ కొందండ రామాలయం లో శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా జరిగింది..

విజయలక్ష్మి ఫిష్ ఫామ్ అధినేత సత్తి సుబ్బారెడ్డి శ్రీమతి విజయలక్ష్మి దంపతులు పీటలు పై కూర్చున్ని స్వామి వారి కళ్యాణం ఘనంగా జరిపించారు.. ముందుగా ఉదయం గ్రామ దేవతలు అందరికి భక్తులు తో కలిసి డోలు సన్నాయి, మేళతాలలు తో చరివిడి పానకలు సమర్పించి స్వామివారి కళ్యాణం జరిపించారు.కళ్యాణం అనంతరం ప్రముఖ వ్యాపారవేత్త పడాల సురారెడ్డి(బరంపురం సూరిబాబు)మనవళ్లు ను సబ్బేళ్ళ సత్యనారాయణ రెడ్డి చిన్న కుమార్తె ను స్వామి వారికి సమర్పించి వారు పడాల సురారెడ్డి కవలలు ను 12000 రూపాయలకు సబ్బేళ్ళ సత్యనారాయణరెడ్డి కుమార్తెను 6500 కు పాడుకున్నారు.

# మధుబాబు ని ,యాగంటి ని కలిసిన జనసేన నాయకులు

జనసముద్రంన్యూస్,ఏప్రిల్17,

పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల. ఎన్నికల ప్రచారంలో భాగంగా మాచర్ల పట్టణంలోని జనసేన నేతలు చిరుమామిళ్ల మధుబాబు ని మరియు మాచర్ల పట్టణ మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ యాగంటి మల్లికార్జున రావు ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది .

ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# శ్రీరామనవమి సందర్భంగా గొప్ప అన్నదానం ప్రొపోరేటర్ కే .సుబ్రహ్మణ్యం






రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 17 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం అనంతరాజుపేట ఆర్టికల్చరర్ యూనివర్సిటీ ఎదురుగా శ్రీ దుర్గా ఆర్టికల్చర్ నర్సరీ రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో రకాల పండ్ల మొక్కలను కొండ జాతి మొక్కలను పూల మొక్కలను రాష్ట్రవ్యాప్తంగా సరఫరా చేస్తున్న శ్రీ దుర్గా ఆర్టికల్చర్ నర్సరీ యజమాని ప్రోపరేటర్ కే సుబ్రహ్మణ్యం కొండ జాతి మొక్కలను శ్రీ గంధం ఎర్రచందనం మహోగని రోజ్ ఫుడ్ సిల్వర్ వుక్ మలబార్ వేప అంతేకాకుండా పండ్ల మొక్కలను చీని జామ మామిడి సపోటా ఉసిరి సీతాఫలం మరియు పూల మొక్కలు రోజా మల్లీ జాజి మాడు పరహాలు గన్నేరు క్రోటన్ ఆర్నమెంటల్ మొదలగు మొక్కలను రాష్ట్రవ్యాప్తంగా సరఫరా చేస్తూ శ్రీ దుర్గా ఆర్టికల్చర్ నర్సరీ జన జనాభివృద్ధి చెందుతూ జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమమునందు శ్రీరామనవమి సందర్భంగా గొప్ప అన్నదానం ఏర్పాటు చేసిన మంచి మనసున్న గొప్ప దానగుణం కలిగిన శ్రీ దుర్గా ఆర్టికల్చర్ నర్సరీ యజమాని కే సుబ్రహ్మణ్యం గారికి జీవనజ్యోతి ఆనంద నిలయం నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు ప్రత్యేకమైన శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు

# ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి గోపాలపురం ఆడపడుచు తానేటివనితమ్మ

(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజవర్గం(ప్రతినిధి) ద్వారకాతిరుమల,ఏప్రిల్ 18:

- గోపాలపురంనియోజకవర్గం ద్వారకా తిరుమల మండలం పి.కన్నాపురం పంచాయతి శరభాపురం గ్రామం నుండి బుధవారం మన గోపాలపురం మన ఆడపడుచు ఎన్నికల ప్రచార ర్యాలీ ప్రారంభించి నియోజకవర్గ వైయస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర మంత్రి తానేటి వనిత.
- అనంతరం పి.కన్నాపురం, సత్తాల, గున్నంపల్లి పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో ర్యాలీ నిర్వహించిన గోపాలపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తానేటి వనిత మాట్లాడుతూ .
- దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్లో సచివాలయ వాలంటీర్ వ్యవస్థలను తీసుకొచ్చింది విజన్ ఉన్న మన జగనన్న మాత్రమే
- జగనన్న పాలనతో మన కుటుంబాల్లో మంచి మార్పు వచ్చింది.ఆ మార్పు కొనసాగేందుకు మళ్ళీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందాం.

అని తెలుపుతూ ముందుకు సాగుతున్న తానేటి వనితకు

- అడుగడుగునా హరతులు, పూలమాలలు, శాలువాలతో సత్కారం చేస్తూ ప్రజలంతా బ్రహ్మరథం పట్టారు.
- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సీఎం జగనన్న రాష్ట్రంలో సుపరిపాలన అందించారన్నారు.
- సీఎం జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమం,అభివృద్ధి కొనసాగాలన్న, ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు చేరాలన్న ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించినవలసిందిగా కోరారు.
- గడిచిన ఐదేళ్లలో మీ ఇంటి బిడ్డగా జగనన్న ప్రతి ఒక్కరికిసంక్షేమా అందించారు.మరోసారి జగనన్నను ఆశీర్వదించండి. ఫ్యాన్ గుర్తుపై ఓటెయ్యండి. అని తెలిపారు
- ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుమల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బొండాడ మోహిని వెంకన్న బాబు, రాష్ట్ర ఫైనాన్స్ డైరెక్టర్ చలికాని రాజబాబు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ హోదాల్లో పార్టీ కోసం కృషి చేస్తున్న గోపాలపురం నియోజకవర్గ వైయస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు



# తెలుగుదేశం పార్టీలోకి ముస్లిమ్స్ 150 కుటుంబాలు టిడిపి ఇంచార్జ్

## ముక్కారూపానంద రెడ్డి ఆధ్వర్యంలో చేరిక

**- ముస్లిమ్స్ యూత్ లీడర్ "మాను" ఆధ్వర్యంలో "డేర్ అండ్ డైనమిక్ "..టిడిపి యువ నాయకుడు చేతుల మీదుగా కండవాలు వేసి స్వాగతించడం.**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఏప్రిల్ 17 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో రైల్వే కోడూరు పట్టణంలో విజయ కన్విన్స్ హల్ నందు రైల్వే కోడూరు లోని ముస్లిమ్స్ ఇంటి పెద్దలు తెలుగుదేశం ఇంచార్జ్ "ముక్కారూపానంద రెడ్డి "మరియు "డేర్ అండ్ డైనమిక్ "తెలుగుదేశం యువ నాయకుడు "సాయి వికాస్ రెడ్డి" వీళ్ళ ఆధ్వర్యంలో దాదాపు 80 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగినది.. వీళ్ళ చేరికతో ఎన్డీఏ కూటమి పార్టీకి బలం పుంజుకుందని ముక్క రూపానంద రెడ్డి చెప్పుకొచ్చారు.. వీళ్ళందరూ కూడా ముస్లిమ్స్ యూత్ లీడర్ "మాను".. ఆధ్వర్యంలో చేరడం జరిగినది..

చేరిన వారు:- మాను ,జాకీర్ ,వల్లి, రెహమాన్, అమీద్, మౌలా ,హబీస్, అస్లాం, రంజిత్, గౌస్, మహమ్మద్, మాప్సా ,ఇంత్యాల, అబ్దుల్ మహమ్మద్, షాహుల్, షాజహ్, కిషోర్, ముషా, సుబ్బు, మాబు, ఖాదర్ బాషా, రఫీ, జాబుల, బోషప్, మొరాజ్, మొదలగు ముస్లింస్ పెద్దలు, ముస్లిమ్స్ ఆడవారు కూడా చాలామంది చేరడం జరిగినది...





# ఎట్టకేలకు కురువల కల స్వప్నమైంది

**- కురువల మద్దతు కోరిన ఎమ్మెల్యే బాలనారెడ్డి**

**- పెద్దకడబూరు కురువ సంఘం నాయకులు వెల్లడి...**

జనసముద్రం ప్రతినిధి : పెద్దకడబూరు మండల కేంద్రంలోని స్థానిక కురువ సంఘం నాయకులు బుధవారం రాంపురంలోని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి స్వగృహం నందు హాజరై ఎమ్మెల్యేతో సానికూల చర్చలు జరిపారు. పెద్దకడుబూరు గ్రామంలోని కురువ వీధిలో సుమారు 20 సంవత్సరాల నుంచి దాదాపు 14 సెంట్లు స్థలం కొన్ని అనివార్య కారణాలవల్ల పెండింగ్లో ఉంచడం జరిగింది. అయితే ఆ స్థలం భక్త కనకదాసు విగ్రహావిష్కరణకు కేటాయించాలని కురువ సంఘం నాయకులు పలుమార్లు పెద్దకడబూరు మండలం వైసీపీ నాయకులకు మరియు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి కలిసి ఆ స్థలాన్ని కురువ సంఘానికి కేటాయింపు గురించి వివరించడం జరిగింది...



ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే బాలనాగి రెడ్డి. వై ప్రదీప్ రెడ్డి మరియు మండల వైసీపీ నాయకులు పురుషోత్తం రెడ్డి, రామ్మోహన్ రెడ్డి , రవిచంద్ర రెడ్డి, శివరామిరెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, రఘురాముడు, గుడిసె శివన్న, గుడిసె నరసింహులు, దిద్దికాటి దేవేంద్రమరియుతదితర నాయకులు సానుకూలంగా ఆ స్థలాన్ని కురువ సంఘానికి భక్త కనకదాసు విగ్రహావిష్కరణకు కేటాయిస్తామని సంఘం నాయకులకు తెలిపారు...

ఈ సందర్భంగా పెద్దకడుబూరు గ్రామం కురువ సంఘం ప్రజలు మరియు నాయకులు ఎమ్మెల్యే బాలనాగి రెడ్డి మరియు ప్రదీప్ రెడ్డి మండల వైసిపి నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ రాబోయే ఎన్నికలలో మా కురువ సంఘం తరపున పూర్తిగా మద్దతు ఉంటుందని, అలాగే అత్యధిక మెజారిటీ చూపుతామని వారు తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమం కురువ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అప్పుల భాదతో పురుగులమందు తాగి చికిత్స పొందుతూ మరణించిన యువకుడు

చొప్పదండి(జనసముద్రం న్యూస్): చొప్పదండి నివాసుడగు గోపాల అనిల్ తండ్రి భూమయ్య 34 సం. SC. మాల. చొప్పదండి రాజీవ్ నగర్ నివాసుడగు అనునతడు ఆటొనడుపుతు జీవిస్తుండేవాడు అతనికి ఇంకా పెళ్లి కాలేదు. గత సంవత్సరంక్రితం అప్పు చేసి రెండు రూంలతో ఇల్లు కట్టు కున్నాడు అలాగే అప్పు చేసి సెకండ్ హండ్ ఆటో కొన్నాడు కాని ఆటో సరిగా నడవక ఫైనాన్స్ డబ్బులు కట్టకపోవడంతో గత నాలుగు నెలల క్రితం ఫైనాన్స్ వారు ఆటో తీసుకెల్లినారు అప్పటి నుండి మా తముడు అనీల్ తన అప్పులు తీర్చలేక మానసకంగా బాధపడేవాడు. గత వారం రోజుల నుండి ఫైనాన్స్ కీస్తీలు చిట్టి కిస్తులు కట్టలేక తనలో లానే మానసకంగా బాధ పడుతు ఉన్నాడు. అన్న తమ్ముళ్లు ఒకే ఇంట్లో ఉండే వారు. తేది 14.4.2024 రోజున ఉదయం 6.30 గంటల ప్రాంతంలో మాతమ్ముడు అనిల్ అప్పుల బాధ భరించలేక పురుగుల మందు తాగి ఇంటి ముందు పడిపోయి ఉండగా, అపుడే మా ఇంటికి పచ్చిన ఎంద్ర శ్యాం చూసి నాన్ను నిద్రలేపగా నేను బయటకు వచ్చి చూసి వెంటనే చ్నాకుంటలో ఉంటున్న మా చెల్లె సంభోది రాజేశ్వరి మా బావ ఆరుపతి లకు ఫోన్ చేసి వారు రాగానే అందరం కలిసి మా తమ్ముడు అనిల్ ను ఆటోలో తీసుకుని చికిత్స గురించి కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించాము. మా తమ్ముడు అనీల్ చికిత్స పోందుతూ తేది. 16.04.2014 రోజున రాత్రి 8 గంటల ప్రాంతంలో మరణించాడు. మా తమ్ముడు అనీల్ ఆర్థిక ఇబ్బందులతో బాధ పడుతు మనస్తాపంతో జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఆత్మ హత్యు చేసుకొని చనిపోయినాడనీ ఎవరిపై ఎలాంటి అనుమానం లేదు అని అన్న సుధాకర్ చొప్పదండి పోలీసు వారికి ఫిర్యాదు చేయడం జరిగింది వెంటనే ఎస్ఐ ఉపేంద్ర చారి కేసు నమోదు చేశారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం





జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 17: డిండి: నల్లగొండ జిల్లా డిండి మండలంలోని గ్రామాలలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం డిండి మండల కేంద్రంలోని చెన్నకేశవ స్వామి దేవాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంఅంగరంగ వైభవంగా కనుల పండుగగా నిర్వహించారు. ఇట్టి కళ్యాణ మహోత్సవానికి అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్ట్ సహకారంతో తెచ్చిన పట్టు వస్త్రాలను స్థానిక ఎంపిటిసి ఆమనగంటి రాధిక కృష్ణ దంపతులు భక్తిశ్రద్ధలతో మేళ తాళాల నడుమ ఊరేగింపుగా వెళ్లి స్వామివార్లకు సమర్పించారు. కళ్యాణం అనంతరం గాదె కుమార దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈకార్యక్రమంలోపురోహితులు అజయ్ శర్మ,ఆలయ కమిటీ అధ్యక్షులు హనుమాన్ల కేశవులు, కాసం రామస్వామి,వంగాల శేఖర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ నూకం వెంకటేష్,బాధమోని శ్రీనివాస్ గౌడ్, పోలం లక్ష్మణ్,గుర్రం సురేష్, జూలూరి వెంకటేష్,కొట్ర మధు, జూలూరి మహేష్,ఎలకుర్తి వేణుగోపాల్,గాదె మనోహర్,ఎలకుర్తిమల్లేష్,కొంపల్లివేణుగోపాల్,బిక్కుమాండ్ల మధు,పోలం శ్రీను,కాసం సురేష్,సముద్రాల రమేష్,వావిళ్లఅంజి,గాయాలరాఘవేందర్,శివాజీ,బికుమాండ్ల పరమేష్, కాసం నరేందర్,ఎలకుర్తి జగన్,మహిళలు,గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముల వారి కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న కుర్మేడ్ ఎంపీటీసీ కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్

చింతపల్లి ఏప్రిల్17
(జనసముద్రం న్యూస్ చింతపల్లి)

చింతపల్లి మండలం కుర్మేడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన కళ్యాణ మహోత్సవంలో కుర్మేడ్ ఎంపీటీసీ కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....

వసంత రుతువులో చైత్ర శుద్ధ నవమి రోజున ప్రతిఏటా వైభవోపేతంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించుకుంటారని అన్నారు. లోక కళ్యాణం కోసం ఎన్నోత్యాగాలను కోర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమైనదని, రాబోయే తరాలకు ఆదర్శనీయమైనదని తెలిపారు. సీతారాములఆశీస్సులుప్రజలకుఉండాలని,ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవనం సాగించేలా దీవించాలనిసీతారామచంద్రమూర్తులనుప్రార్థించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్,నాదిరి శ్రీశైలం,కుంభం శ్రీశైలం,గౌని శ్రీకాంత్ ఉప్పు కోటేష్, ఇంద్రకంటి మహేష్,చిక్కొండలింగం,రమేష్,రజినీకాంత్, తదితరులు పాల్గొన్నారు.






## వీరేశలింగం పంతులు జయంతి



జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్, ఏప్రియల్ 17,

ఏలూరుజిల్లా,కొయ్యలగూడెం మండలం, కొయ్యలగూడెం గ్రామంలో వృద్ధాశ్రమంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం, సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు 176వ జయంతి కార్యక్రమం కల్పవృక్షం వృద్ధాశ్రమంలో మంగళవారం నిర్వహించారు. వాసవి క్లబ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు సొలస సుధాకర్ సౌజన్యంతో ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.

యుగ పురుషుడిగా, సంఘసంస్కర్తగా కందుకూరి వీరేశలింగం పంతులు చేసిన సేవలను ఆదర్శ కార్యక్రమాలను రోటరీ క్లబ్ సభ్యులు వివరించారు. ముందుగా వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్స్, ఫ్రూట్స్ పంపిణీ నిర్వహించారు. మాదేటి అప్పలరాజు, మాదేటి సత్యనారాయణ, యాతం సత్యనారాయణ, వీరవరపు నివాస్, చిటికెన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి




జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్, ఏప్రియల్ 17,

ఏలూరుజిల్లా,కొయ్యలగూడెంమండలం,కొయ్యలగూడెం లో గ్రామంలో మండల పరిషత్ కార్యాలయంలో తహశీల్దార్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఓపిఓ లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులందరూ సమిష్ఠగా కృషి చేయాలని అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనీ కె.వి.వి.ఎస్.ఎన్.వి.ప్రసాద్ అన్నారు,

ఈకార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు నియమింపబడిన ఉపాధ్యాయులు, రెవిన్యూ సిబ్బందికి, విధి నిర్వహణపై కె.వి.ఎస్.ఎన్.వి. ప్రసాద్ దిశానిర్దేశం చేశారు, ఈ కార్యక్రమంలో తహశీల్దార్,విఆర్వోస్, ఓపిఓ , ఈ ఎలక్షన్ విధులనునిర్వర్తించేఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం



యాదాద్రి భువనగిరి జిల్లా
ఏప్రిల్.17,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణం గ్రామ పురోహితులు గౌరీభట్ల విజయకుమార్ శర్మ,గౌరిభట్ల ప్రమోద్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీబీనగర్ పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు సంకూరి బాలయ్య,ఆమిదాల చంద్రయ్య గౌడ్,ఆమిదాల సంజీవ గౌడ్,మడ్డి నరసింహ గౌడ్,ఆమిదాల రాజేందర్ గౌడ్,నాయకులు బండారి నరసింహస్వామి గౌడ్,కడారి మహేష్,ఆమిదాల రవి గౌడ్,శేఖర్ గౌడ్,చేగూరి రమనంద్,సంకూరి సంతోష్ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తాజ్పూర్ గ్రామంలో ఘనంగా సీత రాముల వారి కళ్యాణ మహోత్సవం



యాదాద్రి భువనగిరి జిల్లా
ఏప్రిల్.17,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణం గ్రామ ఉప సర్పంచ్ ర్యాకల సంతోషా శ్రీనివాస్ మరియు వరిగంటి ఉర్మిళ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ సీతారాములవారికి తలంబ్రాలు తో సీతారాములవారిదివ్య కళ్యాణాన్ని ఘనంగా జరిపించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు గ్రామస్తులు దర్శించుకొని తీర్థప్రసాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మరపు సురేష్ మరియు మాజీ సర్పంచ్ వరిగంటి నాగయ్య వార్డు సభ్యులు గంజి సందీప్ రాంపల్లి అరుణ్ కుమార్ వరిగంటి బాలయ్య ఓరిగంటి వెంకటేష్,బీట్కూరి రాములు,బీట్కూరి లక్ష్మణ్ బీట్కూరి రమేష్ ర్యాకల నరసింహ దేవునూరి భాస్కర్ రాంపల్లి అనిల్ బిట్కూరి బిక్షపతి వరిగంటి హరికృష్ణ ఓరిగంటి ప్రవీణ్ గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. రాములవారిని ప్రతి ఒక్కరు దర్శించుకోవడం జరిగింది.

## శ్రీరామనవమి నీ పురస్కరించుకొని బాపన్నపేట గ్రామంలో జాతర బండ్లు ఊరేగింపు

జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 17, (పాపన్నపేట)

పాపన్నపేట మండల పరిధిలోని పలు గ్రామాల్లో శ్రీరామనవమి నీ పురస్కరించుకొని పాపన్నపేటలో వెంకటేశ్వర స్వామికి ప్రతి సంవత్సరం ఆనవాయితీ ప్రకారం జోడేడ్ల బండ్ల ఊరేగింపు జాతర కార్యక్రమం నిర్వహించారు జాతరను తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో రావడం జరిగింది ఈ జాతర మూడు రోజులపాటు జరగనుంది జాతరలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు బందోబస్తు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గజ జవాడ రాజేశ్వర్, గురుమూర్తి గౌడ్, ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

